


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 24 ఆగస్టు 2025 పేజీలు 13


# జలమండలిలో ఏఐ సాంకేతికత

● విశ్లేషణతో వేగంగా సమస్యల పరిష్కరానికి ఏఐ దన్ను ● అధునాతన సాంకేతికతతో టాప్ టెన్ ఫిర్యాదుల వినియోగదారుల చిట్టా
● సంవత్సరంలో 674 ట్యాంకర్ బుక్ చేసిన అపార్ట్మెంట్ వాసులు..● ఆకస్మికంగా అపార్ట్మెంట్‌ను సందర్శించిన జలమండలి ఎండీ
● ఇంకుడు గుంతల ప్రాముఖ్యం స్థానికులకు వివరించిన అశోక్ రెడ్డి ● శాశ్వత పరిష్కారం కోసం.. సత్వర చర్యలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, అధునాతన సాంకేతికత వినియోగంలో దేశంలో ఇతర బోర్డుల కంటే ఉన్నతంగా ఉన్న జలమండలి.. ఇప్పుడు వినియోగదారుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడానికి AI(Artificial Intellige nce) అనే అధునాతన సాంకేతికతను వినియోగిస్తోంది. జలమండలి గత సంవత్సర కాలంలో మెట్రో కస్టమర్ కేర్(ఎంసీసీ)లో నమోదు అయినా ఫిర్యాదులను AI ద్వారా కొన్ని రోజులగా ఐటీ విభాగపు అధికారులు విశ్లేషిస్తు న్నారు. గత సంవత్సర కాలంలో ఎంసీసీలో నమోదైన ఫిర్యాదులను, ట్యాంకర్ బుకింగ్ వివరాలను AI సాంకేతికత సాయంతో గత కొన్ని రోజులుగా విశ్లేషిస్తున్నారు. ఈ విశ్లేషణలో ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయో, ఏయే ప్రాంతాల నుంచి అధిక ఫిర్యాదులు, తరుచూ నమోదవుతున్న ఫిర్యాదులను వివిధ కోణాల్లో విశ్లేషిస్తున్నారు. అలాగే, గత సంవత్సర కాలంగా ట్యాంకర్ బుకింగ్ ల వివరాలతో ఏయే డివిజన్ లో అత్యధికంగా బుకింగ్ లు అవుతున్నాయో, ఏయే ప్రాంతాలతో పాటు అత్యధికంగా ట్యాంకర్ లను బుక్ చేసిన వినియోగదారుల వివరాలను సైతం, %ూ×% సాంకేతికతతో విశ్లేషించారు. కాగా గత సెప్టెంబరు 1 నుంచి.. ఇప్పటివరకు 6 లక్షల 50 వేలకు పైగా వివిధ సమస్యలపై ఫిర్యాదులు జలమండలి కస్టమర్ కేర్ కు అందగా, 12 లక్షలపైగా వాటర్ ట్యాంకర్ లను వినియోగదారులు బుక్ చేసుకున్నారు. ఈ ప్రాంతంలో గత వేసవిలో అత్యధిక ట్యాంకర్ బుకింగ్స్ నమోదు అయినటు AI సాంకేతికత ద్వారా గుర్తించారు. అలాగే జలమండలి మొత్తం ఓ ఆర్ ఆర్ పరిధిలోని కీలక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం ప్రారంభించింది. ఈ వివరాలతో.. అత్యధికంగా ట్యాంకర్ బుక్ చేసిన టాప్ 10

మిగతా 2లో

ఎ యస్ రావు నగర్ డివిజన్‌ని అన్ని రంగాల్లో

# అభివృద్ధి చేస్తా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, మేజర్ న్యూస్ : ఎయస్ రవు నగర్ డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే అన్నారు. శనివారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఎ యస్ రవు నగర్ డివిజన్ పరిధిలోని సుబ్రమణ్య నగర్ లో 64 లక్షల రూపాయల నిధులతో CC Road అలాగే స్తాం వాటర్ డ్రైన్ అలాగే 27 లక్షల రూపాయల నిధులతో శశికాంత్ నగర్ లో అలాగే 13 లక్ష రూపాయల నిధులతో అనుపురం లో 17.50 లక్షల రూపాయల నిధులతో jana అవంవ Theme Park open Parkలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , GHMC DE బాల కృష్ణ AE Keerthi మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, బేతాళ బాల రాజు ,రహీం BRS పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలి

ద్వారకా నగర్ కాలనీలో జోనల్ కమిషనర్‌తో కలసి పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హస్తినపురం డివిజన్ పరిధిలోని ద్వారక నగర్ కాలనీ లో శనివారం ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలోనే ఎన్నికల ముందు దాదాపు రెండు కోట్ల రూపాయల వ్యయంతో వరదనీటి డ్రైన్స్ మంజూరు కావడం జరిగిందని గుర్తు చేశారు. పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. కానీ రోడ్డు పనుల్లో భాగంగా పక్క కాలనీలు డి.ఆర్.డీ.ఎల్.కాలనీ మరియు ద్వారక నగర్ కాలనీల రోడ్లు ధ్వంసం కావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. అలాగే అదనపు వరదనీటి డ్రైన్స్ పనులు కూడా

మిగతా 2లో

పర్యావరణ పరిరక్షణ

# జిహెచ్ఎంసి లక్ష్యం

● వినాయక చవితి పండుగను మట్టి విగ్రహాలతో ఘనంగా జరుపుకుందాం ● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
● జిహెచ్ఎంసి నుండి 2 లక్షల మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): పర్యావరణ హితంగా, ఘనంగా గణేష్ చతుర్ధిని జరుపుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నగర ప్రజలను కోరారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులకు, సిబ్బందికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తో కలిసి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... గణేష్ చతుర్థి పది రోజుల పాటు జరిగే ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. ఈ పండుగను పర్యావరణ పరిరక్షణకు మద్దతుగా జరుపుకోవడమే జీహెచ్ఎంసీ యొక్క ముఖ్య

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
ఆదివారం
24 ఆగస్టు 2025

# విగ్రహావిష్కణకు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆహ్వానం

దుండిగల్ మేజర్ న్యూస్ : టిపిసిసి రాష్ట్ర మాజి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని శనివారం మహదేవపురం కాలనీ వాసులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కణకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన నాయకుడని, విద్యార్థుల చదువుల కోసం స్కూల్ షిప్ లు అందించి ఎంతో మందికి ఉచిత విద్యుత్ అందించాడని వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవల ఎన్నటికీ మరువలేనివి నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు.



# క్యాన్సర్ బాధితురాలు మణెమ్మకు మైనంపల్లి హన్మంతరావు పరామర్శ

## బాధితురాలు కుటుంబానికి అండగా ఉంటా : 'మైనంపల్లి' భరోసా






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: క్యాన్సర్ బాధితురాలు మణెమ్మకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. మల్కాజిగిరికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రవికుమార్ మాతృమూర్తి మణెమ్మ గత కొంత కాలం గా క్యాన్సర్ తో బాధపడుతుంది. సమాచారం తెలుసుకున్న మైనంపల్లి హన్మంతరావు శనివారం రవికుమార్ ఇంటికి వెళ్లి ఆయన తల్లిని పరామర్శించి ధైర్యం చెప్పారు. విలేఖరి రవి కుటుంబానికి తాను అన్ని విధాల అండగా ఉంటానని ఆయన భరోసానిచ్చారు. వెంటనే యశోద ఆసుపత్రి వైద్యులతో ఆయన మాట్లాడారు. మణెమ్మకు మెరుగైన వైద్య చికిత్స అందజేయా లని, ఆమె త్వరగా కోలుకోని సంపూర్ణ ఆరోగ్యంతో నిండునూరే ళ్ళు సంతోషంగా గడపాలని మైనంపల్లి హన్మంతరావు ఆకాంక్షించారు.

# ఘనంగా కొలిశెట్టి సంజయ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, శ్రేయోభిలాషులు
- వరుణ్ డెవలపర్స్ సిఎండి రమేష్ నాయుడు, డైరెక్టర్స్






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃస్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు, వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి సంజయ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంజయ్ అభిమానులు, కాలనీల వాసులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వరుణ్ డెవలపర్స్ డైరెక్టర్స్, సిబ్బంది సంజయ్‌కుమార్‌ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వనస్థలిపురంలోని వరుణ్ డెవలపర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎండి రమేష్ నాయుడు, డైరెక్టర్స్, మార్కెటింగ్ సిబ్బంది సంజయ్‌కుమార్‌ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు మాట్లాడుతూకాలనీలలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తున్న స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ సేవా కార్యక్రమాలు హర్షణీయమన్నారు. కాలనీలలో జరిగే అన్న జాతీయ, సాంప్రదాయ పండుగలలో కుటుంబ సభ్యుడుగా నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొంటు అందరి వాడుగా పేరొందిన సంజయ్‌కుమార్ లాంటి సామాజిక సేవకులను సత్కరించుకోవడం తమ బాధ్యత అన్నారు. తనపై అభిమానంతో తనకు శుభాకాంక్షలు తెలుపుతు తనను సత్కరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ డెవలపర్స్ మార్కెంటింగ్ డైరెక్టర్స్ సంధ్య, బాల్‌రాజ్, వెంకటేష్, బాలక్రిష్ణ, మార్కెటింగ్ అసోసియేట్స్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ జిహెచ్ఎంసి లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :**ఉద్దేశ్యమని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శానిటేషన్, వీధి లైట్లు, చెట్ల కొమ్మల తొలగింపు, రోడ్డు మరమ్మత్తులు, నిమజ్జన ఏర్పాట్లలో క్రేన్లు, కంట్రోల్ రూములు, బేబీ పాండ్ లు, ఎక్సవేటరీ పాండ్ లు, తాత్కాలిక పాండ్ ల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శోభాయాత్రల సందర్భంగా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి తీసుకుంటామని తెలిపారు. 25 వేల మంది కార్మికులు మూడు షిఫ్టులు గా విధులు నిర్వహించనున్నారని మేయర్ తెలిపారు. పర్యావరణానికి హానికరమైన పి.ఓ.పి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించుకోవాలి ఆమె కోరారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 2 లక్షల మట్టి వినాయక విగ్రహాలను క్షేత్రస్థాయిలో పంపిణీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేస్తున్నాయని మేయర్ తెలిపారు.



ఈ సందర్భంగా %జడణ% వెస్ట్ తో తయారు చేసిన మట్టి కుండీలు, మట్టితో చేసిన దీపాల ప్రమిదలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (శానిటేషన్ %డ% హెల్త్) రఘు ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సురవరం మృతి శ్రామిక వర్గాలకు తీరని లోటు

## తెలంగాణ అధ్యయన వేదిక



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపీడిత జన బాంధవుడు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి భారత శ్రామిక వర్గాలకు తీరని లోటని తెలంగాణ అధ్యయన వేదిక వనస్థలిపురం సమన్వయ కర్త కట్టా భగవంతరెడ్డి అన్నారు. సురవరం మృతి పట్ల అధ్యయన వేదిక ప్రతినిధులు జి. అనసూయ, మల్లయ్య, బాలచందర్, గోవర్ధన్, కేశవరావు, జగన్మోహన్‌రెడ్డి, జగన్మోహన్ తదితరులు కన్నీటి నివాళులు అర్పిస్తు వారి సేవలను కొనియాడారు. . 1955 విధ్యార్థి దశ నుండి 2025 వరకు ఏడు దశాబ్దాల కాలం నిబద్దత కలిగిన కమ్యూనిస్టుగా అణగారిన ప్రజానీకం ప్రగతి కొరకు అవిరామ కృషి చేసిన ధీరుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని ఈ సందర్భంగా కట్టా భగవంతరెడ్డి గుర్తు చేశారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి మూడు పర్యాయాలు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎంపికై భారత రైతాంగ, కార్మిక వర్గాల పక్షాన చివరికంటూ సురవరం ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

# జలమండలిలో ఏఐ సాంకేతికత



**మొదటి పేజీ తరువాయి :**వినియోగదారులను AI సాయంతో గుర్తించారు. అందులో అత్యధికంగా ట్యాంకర్ బుక్ చేసిన ప్రాంతాలలో ప్రగతినగర్ లోని సౌతన్ రెసిడెన్సీ అపార్ట్మెంట్ గత సంవత్సరంలో 674 ట్యాంకర్ లను బుక్ చేసినట్టు తేల్చారు. ఈ నేపథ్యంలో ప్రగతీనగర్ లో నీటి సరఫరా, అత్యధిక ట్యాంకర్ బుకింగ్ వివరాలతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులతో కలిసి, సమస్యాత్మక ప్రాంతాలను స్థానికులతో పర్యటించారు. ఈ ప్రాంతాల్లో గతంలో మున్సిపాలిటీలో ఉన్నప్పుడు 15 రోజులకోసారి నీటి సరఫరా ఉండేదని, తరువాత జలమండలి చొరవతో పైపు లైన్లు మంజూరు చేయడంతో.. వారానికి ఒకసారి మంచి నీరు సరఫరా జరిగిందని స్థానికులు ఎండీకి చెప్పారు. అలాగే రెండు నెలల రెండు రోజులకు ఒక సారి తాగునీటి సరఫరా అవుతోందని..అలాగే, రోజు విడిచి రోజు నీటి సరఫరా అందేలాగా స్థానికులు జలమండలి ఎండీకి విన్నవించుకున్నారు. అందుకే ఎండీ రోజు విడిచి రోజు నీటి సరఫరా చేపట్టవలసిన పనులను అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రగతినగర్ సంపుకు ప్రత్యేక ఫీడర్ మెయిన్ అభివృద్ధి చేస్తే ఈ సమస్య తీరిపోతుందని, దానికి రూ.3 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు ఎండీకి వివరించారు. దానికి వెంటనే ప్రతిపాదనలను పరిశీలించిన ఎండీ, వెంటనే పనులు చేపట్టాలని ఆమోద ముద్ర వేశారు.ఈ ప్రగతినగర్ ఎత్తైన ప్రాంతాల్లో ఉండటం, భూగర్భంలో ఎక్కువగా రాళ్లు కూడి ఉండటంతో.. బోర్లు సఫలం కాక, సఫలమైన వేసవిలో అంటడిగి పోవడంతో.. ఈ ప్రాంతవాసులు త్రాగునీరుకోసం జలమండలిపై అధారపడుతున్నట్లు గుర్తించారు. వీటితోపాటు వందకు పైగా గృహ సముదాయాలకు ఇంకుడు గుంతలు లేకపోవడంతో జలమండలి ట్యాంకర్ల మీద వేసవిలో ఆధారపడుతున్నట్లు విశేషించారు.ఈ నేపథ్యంలో ఆరు వందలకు పైగా వాటర్ ట్యాంకర్ లను బుక్ చేసిన అపార్టుమెంటును అధికారులతో కలిసి సందర్శించారు. అపార్టుమెంటు ప్రాంగణంలో పాడైన బోర్ వెల్ ను గుర్తించిన ఎండీ వాటిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని అపార్టుమెంటు వాసులకు సూచించారు.అలాగే, విశాలమైన అపార్టుమెంటు ఆవరణలో కొన్ని ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలు పెరిగి ఆవరణలోని బోరు పనిచేసే అవకాశం ఉంటుందని, తద్వారా వచ్చే వేసవిలో ట్యాంకర్ బుక్ చేసే అవసరం రాదని ఈ సందర్భంగా ఎండీ వివరించారు. దానికి అవసరమైన సాంకేతిక సహాయం జలమండలి స్థానిక అధికారులు అందజేస్తారని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ఆనంద్ నాయక్, జీఎం సుబ్బారాయుడు, డీజీఎం చంద్ర మోహన్, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## గతంలో మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**గతంలోనే మంజూరు కావడం జరిగిందనీ, పనులు కూడా వెంటనే ప్రారంభం చేయాలని కోరారు.వెంటనే జోనల్ కమిషనర్ పక్కన ఉన్న అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన రోడ్డు మంజూరు చేయడం జరిగింది అని,అలాగే వరదనీటి డ్రైన్స్ పనులు కూడా అతి త్వరలోనే పనులు చేయిస్తామని తెలిపారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని డివిజన్‌ల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవోస్ రంగారెడ్డి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి ప్రగడ సత్యనారాయణ, %% టీఎన్జీవోస్ రంగారెడ్డి కాలనీ అధ్యక్షుడు ధర్మారెడ్డి, సెక్రెటరీ సత్యనారాయణ రెడ్డి, కమిటీ మెంబర్లు రామచంద్ర, శాంత, రమాదేవి, గోపాల్, విశ్వనాథ్, కరుణాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్‌కు వినతి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలను టీ.ఎన్.జీ.ఓస్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సెంట్రల్ ఫోరమ్ అధ్యక్షుడు కె.ఆర్. రాజ్‌కుమార్ , కార్యదర్శి ఎండి. ఫక్రుద్దీన్ అహ్మద్ ల ఆధ్వర్యంలో ఫోరమ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డి పి సి) ఆమోదించిన అసిస్టెంట్ డైరెక్టర్ల పదోన్నతి ప్యానెల్ పూర్తిగా ఖాళీ అయ్యిందని తెలిపారు.
ప్రస్తుతం 4 ఖాళీలు ఉన్నాయని వివరించారు. ఆసిఫాబాద్, ఖమ్మం,ములుగు (ఎఫ్ ఏ ఓ), నిర్మల్ (ఎఫ్ ఏ ఓ),ఈ నెల 31 నాటికి మరో రెండు ఖాళీలు రానున్నట్లుగా తెలిపారు. ఎస్ ఇ సి ఆర్ ఇ టి టి ఇ టి సెల్ (రిటైర్మెంట్)
, భద్రాద్రి కొత్తగూడెం (వి ఆర్ఎస్)
అంతేకాకుండా, 2025%-%26 సంవత్సరంలో మరో 7 ఖాళీలు ఉత్పన్నం అవుతాయని వివరించారు.2024%-%25 ప్యానెల్ ఈ నెలాఖరుతో ముగియనున్నందున వెంటనే కొత్త ప్యానెల్ సిద్ధం చేయాలని కోరారు. అలాగే గతంలో పదోన్నతి అవకాశాన్ని వదులుకున్న సూపరింటెండెంట్లకు రెండవ



అవకాశం ఇవ్వాలని దానికి అనుగుణంగా కొత్త డి పి సి జి.ఓ. జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం మొత్తం 13 ఖాళీలు ఉన్నందున, వాటిని వేగంగా భర్తీ చేస్తే విద్యా శాఖ పరిపాలన, పనితీరు మరింత మెరుగవుతుందని ఫోరమ్ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో వైస్ ప్రెసిడెంట్ ఎం. భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజేహిద్ అలీ, జాయింట్ సెక్రెటరిస్ కె. రమేష్, కె. సుదర్శన్, ఆర్గనైసింగ్ సెక్రెటరిస్ ఆర్. శివ, ఏ.శేఖర్, పబ్లిసిటీ సెక్రెటరీస్ ఫెరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పూల్ బాగ్ బస్తీలో స్వచ్ఛత పాటించిన వారికి బహుమతులు



- పూల్ బాగ్ బస్తీలో స్వచ్ఛ ప్రోగ్రాం
- ప్రతి బ్లాక్ కు సొంత నిధులతో కచరా డబ్బాల పంపిణీ
- చెత్త ను రిక్షాలోనే వెయ్యాలి
- బస్తీలో స్వచ్ఛత పాటించిన వారికి బహుమతులు
- ప్రకటించిన కార్పొరేటర్ డా .సురేఖ ఓం ప్రకాష్
- పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ ఉమా ప్రకాష్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పూల్ బాగ్ బస్తీలో గన్ ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీష్వ ,డిప్యూటీ కమిషనర్ ఉమా ప్రకాష్ గారి ఆధ్వర్యంలో స్వచ్ఛ ప్రోగ్రాం నిర్వహించరు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. చెత్తను ఇంటి ఆవరణ, రోడ్లపై వేయకుండా రిక్షా వారికి ఇవ్వాలని తెలిపారు. అన్ని బస్తీల్లో రిక్షావారికి చెత్త సేకరణకు రూ.100 ఇవ్వాల్సి ఉండగా, పూల్ బాగ్ బస్తి వారు మాత్రం కేవలం రూ .25 మాత్రమే ఇచ్చే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. బస్తీ లోని ప్రతి బ్లాక్ కు తన సొంత నిధులతో ఒక్కో ఇంటికి కచ్చర డబ్బాను అందజేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. స్వచ్ఛతను పక్కాగా ఏ బ్లాక్ వారైతే అమలు చేస్తారో వారికి బహుమతులు కూడా ఇస్తామని కార్పొరేటర్ , డిప్యూటీ కమిషనర్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు ఆఫీసర్లు, శానిటేషన్ టీం , యు సి డి టీం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ 'మురుగేష్' జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ మలి దశ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్ జన్మదిన వేడుక శనివారం మల్కాజిగిరి వసంతపురి కాలనీలోని తన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. మల్కా జిగిరికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమ కారులు, ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభి లాషులు ఆయనను కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మా నించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వారందరి ఆనందో త్సాహాల నడుమ మురుగేష్ కేక్ కట్ చేసి వారికి తినిపించారు. ఈ సందర్భంగా ఆయనను, వినాయక్ నగర్ , మౌలాలి డివిజన్ లకు చెందిన ఆనాటి తెలంగాణ ఉద్యమకారులు జోగు శ్రీనివా స్, అబ్బయ్య, పేర్ని ఆంజనేయులు, యాదగిరి, ప్రభాకర్, నర్సిం హా, రాములు, ధర్మారెడ్డి, కరీం తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన ఇంటి వద్ద మురుగేష్, ఆహుతులకు పెద్ద ఎత్తున విందునిచ్చారు.

## టీం8 సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్‌పేట డివిజన్ లోని సత్యం థియేటర్ వద్ద టీం 8 సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు సింగారపు శ్రీనివాసు గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీం 8 సోషల్ ఆర్గనైజేషన్ తొమ్మిది సంవత్సరాలుగా అమావాస్య అన్నదాన కార్యక్రమాలు,ఉచిత వివాహాలు నిర్వహిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న టీం సభ్యులందరూ గొప్ప మనసున్న వ్యక్తులని ప్రశంసిస్తూ,వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి మొదటి మట్టి గణపతి

**-ప్రతి ఒక్కరు మట్టి గణపతిని ప్రతిష్టించాలి - పిలుపు నిచ్చిన వెంకయ్యనాయుడు**

**-మట్టిగణపతి ప్రచారం పై అభినందనలు తెలిపిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**





జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : మట్టి గణపతులను ప్రతిష్టించడం చాలా మంచి పరిణామం అని భారత మాజీ ఉప రాష్ట్రపతి ఏం.వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. శని వారం శ్రీ వాసవి యువజన సేవ సంఘం ఆద్వర్యం లో మొదటి మట్టి గణపతిని వాసవి సంఘం ప్రతినిధులు అందజేయుట జరిగింది. ఈ సందర్భంగా గత 15 ఏళ్లగా మట్టి గణపతి ప్రచారం చేయడం, మట్టిగణపతులనే ప్రతిష్టించడం అభినందనీయమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఉత్స వాలు సంప్రదాయబద్దంగా నిర్వహించడం చాలా అవసరం అన్నారు. యూసఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో గత 15ఏళ్లగా మట్టి గణపతిని ప్రతిష్టించి, మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయడం జరుగుతుంది. కార్యక్రమం లో యువజన సంఘం ప్రతినిధులు పుట్టా రామకృష్ణ, అట్లూరి రామకృష్ణ, ఎ.సూర్య రావు, ఎస్ శ్రీనివాస్ రావు, పుట్టా ప్రసాద్ బాబు, పుట్టా బుజ్జి, పూర్ణ నాగేశ్వర రావు, నవీన్, సర్వరావు, అనిల్, రకంజిత్, రాంజీ, లక్ష్మి రావు, శ్రవణ్, మణి, సతీష్, నరేష్, ల్ నాచు నవీన్, కేద్గర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాల ప్రోత్సాహానికి టిజిపిసిబి ప్రచార పోస్టర్లు ఆవిష్కరణ



అమీర్ పేట,మేజర్ న్యూస్: పర్యావరణ అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టిజిపిసిబి) ఆధ్వర్యంలో పర్యావరణ అనుకూలమైన మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహించడానికి ప్రచార పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి ప్రారంభమయ్యే గణేష్ చతుర్థి వేడుకల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా ప్రజలు మట్టి గణపతులను మాత్రమే పూజించాలని ఆమె కోరారు.మట్టి విగ్రహాలను ఇంట్లోనే తయారు చేసి, పూజ చేసిన తర్వాత వాటిని తిరిగి నీటి వనరులలో నిమజ్జనం చేయాలని సూచించారు.అలాగే పూజలో వాడిన పూలు, మూలికలను కంపోస్ట్ చేయాలన్నారు.బయోడిగ్రేడబుల్ కాని పదార్థాలను నీటిలో వేయవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.టిజిపిసిబి మట్టి గణేష్ విగ్రహాల ప్రచారంలో భాగంగా పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం శిక్షణా కేంద్రాలు, ఆటోలపై పోస్టర్ల ప్రదర్శన, దేవాలయాల్లో ప్రదర్శనలు,మరియు 3.24 లక్షలకు పైగా మట్టి విగ్రహాల పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను చేపడుతోందనీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టిజిపిసిబి సభ్య కార్యదర్శి జీ.రవి, చీఫ్ ఇంజనీర్ బి.రఘు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా బోరబండ డివిజన్‌కు చెందిన జహిదాకు మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 60 వెయిల రూపాయల విలువ గల చెక్కును స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ముప్వ విజయ్ బాబు శనివారం లబ్దిదారులకు అందజేశారు.

# సోమవారం ఎల్బీనగర్‌లో బీసీ సదస్సు

## ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టీ చిరంజీవులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ ,రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదీ సోమవారం నాడు ఎల్బీనగర్లోని మన్సూరాబాద్ లోని స్వకుళ శాలి భవన్ లో బిసి మహనీయుల సంస్మరణ సభ, రిజర్వేషన్లపై సదస్సు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు శనివారం ఈ సదస్సుకు సంబంధించి ఎల్బినగర్లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు హాజరవుతారని పేర్కొన్నారు. బీసీ మహనీయులు బీపీ మండల్ పుంజాల శివశంకర్ ప్రొఫెసర్ జయశంకర్ ,బీసీ పోరాట యోధులు మేర మల్లేశం, కమ్మరి బ్రమయ్య,,ఆలె నరేంద్ర, ఎర్ర సత్యంముదిరాజ్, కొర్వి క్రుష్ణ ముదిరాజ్ తదితరుల సంస్మరణ సభ ను నిర్వహించనున్న ట్లు వారు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న నేపథ్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి, అటు దేశంలో ఇటు ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల్లో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన చెందారు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి బీసీ విద్యార్థి, నిరుద్యోగి, ఉద్యోగి కార్మికులు కర్షకులు మేధావులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, కోర్ కమిటీ సభ్యులు కెవి గౌడ్ ,బీసీ పొలిటికల్ ఫ్రంట్ నేతలు దుర్గయ్య గౌడ్, ఐల వెంకన్న గౌడ్, నవ సంఘర్షణ సమితి అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ ,బీసీ ఐఎఫ్ కోఆర్డినేటర్ లు ఆంజనేయులు, బైరు శేఖర్ ,ఘోర శ్యాంసుందర్ గౌడ్, ప్రముఖ బీసీ మహిళా నేత ఉపేంద్ర యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ అనంతుల శ్రీనివాస్ ,మారోజు రామాచారి, బీసీ నాయకుడు బోయపల్లి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సహకారంతో సమస్యలు పరిష్కరిస్తా : మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కరిస్తానని మల్కాజిగిరి డివి జన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్, కాలనీవాసులకు హామీనిచ్చారు. శని వారం ఆయన మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని మధుసాయి రామ్ రెసిడెన్సీ బ్లాక్ 2 వద్ద పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికు లు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మీ కాలనీలో సమస్యలను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళతానని తెలిపారు. ఆయన సహకారంతో మీరు అడిగిన స్ట్రీట్ లైట్లు, సిసిరోడ్,మురుగు నీటి పారుదల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని జగదీష్ గౌడ్ హామీ నిచ్చారు. ఈ సమావేశంలో కాలనీ వాసులు సూర్య కుమారి, రామ్‌చందర్, సురేష్, సెంధి ల్, మనోజ్, సుబ్రమణియన్, ఆనంద్, జగ న్నాథ్, స్వరూప్, ముని కుమార్, విజయ్, గీతా, కవిత తదితరులు పాల్గొన్నారు



# ఆలయం అనంతమైన శక్తికి కేంద్రం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆలయం అంటే కేవలం ఓ విగ్రహాన్ని ప్రతిష్ఠ చేసిన స్థలం మాత్రమే కాదని, ఆలయం అనంతమైన శక్తికి కేంద్రమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్యతిధిగా హాజరై శ్రీ శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం గేట్ ను ప్రారంభించారు. అనంతరం అర్చకుల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం గేట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉన్నదాన్నారు. రానున్న రోజుల్లో శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, ఇంద్రసేన గుప్తా, కూన అంతయ్య గౌడ్, శంకర్ రెడ్డి, పెంటా రెడ్డి, ఆర్ బాలరాజ్, కోన రవీందర్ గౌడ్, యాదగిరి శ్రీరాములు, మహేందర్ రెడ్డి, యాం సాగర్, సంజీవరెడ్డి, బుచ్చిరెడ్డి, విద్యాసాగర్, నరసింహారెడ్డి, దాసరి నరసింహ, లక్ష్మణ్, కోన రాఘవేంద్ర గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, టీవీ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ రెడ్డి, దర్శన్ రెడ్డి, ప్రభు గౌడ్, సుజిత్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల బిల్లుకు బిజెపి, కాంగ్రెస్ బాధ్యత వహించాలి




### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు బాధ్యత వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో బీసీ నేతలు పాండు యాదవ్, అడ్వకేట్ శ్రీనివాస్ యాదవ్, వంశీకృష్ణ, అరుణ్, సంధ్యారాణి, మల్లం రమేష్, భీమేష్ ముదిరాజులతో కలిసి ఆయన మాట్లాడారు. ముస్లింల ప్రస్తావన లేని బిల్లుపై బిజెపి తన కుట్రలను మానుకోవాలని అన్నారు. రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో పెట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన రెండు బిల్లులను ఉద్దేశపూర్వకంగానే బిజెపి తొక్కి పట్టిందని ఆవేదన చెందారు. ఉపరాష్ట్రపతి విషయంలో అన్ని పార్టీలు మద్దతు కోరుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీ బిల్లు పట్ల వివక్షత ఎందుకని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను రెండు పార్టీలు ఎగరగొట్టేందుకే ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తాము భావిస్తున్నామని ఆయన అన్నారు. బీసీలను మోసం చేస్తే ఈ రెండు పార్టీలు తెలంగాణలో భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# నేర ప్రవృత్తిని మార్చిన ఉన్నతి,

### జైలు సంస్కరణలపై గీతం ఆతిథ్య ఉపన్యాసం, ప్రఖ్యాత మనస్తత్వవేత్త ప్రొఫెసర్ బీనా చింతలపురి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఖైదీలను సంస్కరించి రుజువర్తనలోకి మార్చే ఉన్నతి కార్యక్రమం ద్వారా వారిలో సామాజిక అనుకూల విలువలు, జీవిత నైపుణ్యాలు, నేరం చేయని ప్రవర్తనను పెంపొందించినట్టు ఎమెరిటస్ ప్రొఫెసర్, తీహార్ జైళ్లలో ఉన్నతి కార్యక్రమ డైరెక్టర్, ఉస్మానియా వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బీనా చింతలపురి చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యం లో 'ఎత్తైన గోడలు, తాళాలు వేసిన ద్వారాల లోపల జీవిత లక్ష్యాలను సున్నితంగా మార్చడం' అనే అంశంపై శనివారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు.తెలంగాణ, ఢిల్లీలో జైలు సంస్కరణ, ఖైదీల పునరావాస కార్యక్రమాలలో మార్గదర్శకురాలైన ప్రొఫెసర్ బీనా, తెలంగాణ జైళ్ల డైరెక్టర్ జనరల్ వీ.కే. సింగ్ నాయకత్వంలో చర్లపల్లి జైలులో ఉన్నతి సంస్కరణల కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. ఆంత్రిక్స్–భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సహకారంతో 2015 నుంచి 2023 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, ఆ తరువాత రాష్ట్రంలోని అన్ని కేంద్ర కారాగాలకు విస్తరించామన్నారు. ఆ తరువాత ప్రేమ్ రావత్ ఫౌండేషన్ (టీపీఆర్ఎఫ్), తెలంగాణ జైలు సేవల మద్దతుతో, ఉస్మానియా విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం ద్వారా బ్యూరో ఆఫ్ పోలీసు పరిశోధనా, అభివృద్ధి (బీపీఆర్ అండ్ డీ) ఢిల్లీలోని తీహార్ జైలుకు విస్తరించడానికి దోహదపడినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం వెనుక ఉన్న తత్వాన్ని ప్రొఫెసర్ బీనా వివరిస్తూ, ఏ తప్పు కూడా ప్రతికూలం కాదని, తప్పు అనేది ఒకరి జీవితాన్ని నిర్వచించాల్సిన అవసరం లేదని, ఎందుకంటే దానిని సరిదిద్దవచ్చన్నారు. కార్యశాలలు, శిక్షణా మాడ్యూళు ,, మానసిక అంచనాలు, కౌన్సెలింగ్ సెషన్ల ద్వారా ఈ కార్యక్రమం జైలులో అభిజ్ఞా ప్రవర్తన మార్పు పద్ధతులను ఎలా తీసుకొచ్చిందో ఆమె వివరించారు. మొత్తంగా ఈ చొరవ ఖైదీలలో మార్పుకు బాటలు వేసి తిరిగి తప్పు చేయకుండా నివారించగలిగినట్టు 2019 నుంచి 21 వరకు గణాంకాలతో సహా ఆమె పేర్కొన్నారు. ఉన్నతి యొక్క వినూత్న 5ఆర్ విధానాన్ని ప్రొఫెసర్ బీనా విశ్లేషిస్తూ, కారణం, లక్ష్యాలను తిరిగి మార్చడం, సంస్కరణ, బాధ్యతాయుతంగా ఉండటం, తిరిగి రావడం (జైలుకు కాదు) వంటి వాటి ద్వారా సాధించిన విజయాన్ని విశదీకరించారు. కేస్ స్టడీలు, సైద్ధాంతిక చట్రాలు, మానసిక సాధనాలు, వీడియో ప్రెజెంటేషన్లతో పాటు విద్యార్థులను ఆకర్షించేలా పలు చిత్రాను ఆమె చూపడంతో పాటు పలు కార్యకలాపాలను (యాక్టివిటీస్) చేయించారు. తొలుత, అప్లైడ్ సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గేష్ నందిని అతిథిని పరిచయం చేసి, కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పలువురు అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# లబ్ధిదారులకు ప్రభుత్వ సాయం అందించిన కార్పొరేటర్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు శనివారం కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన 16 మందికి షాదీ ముబారక్ , కళ్యాణ లక్ష్మి చెక్కు లను కార్పొరేటర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందజేశారు. ఇందులో 13 మందికి షాదీ ముబారక్ , ముగ్గురు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నగరంలో ఎక్కడలేని విధంగా ఎమ్మెల్యే చొరవతో ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎక్కువమంది ప్రభుత్వ సహాయాన్ని అందుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదగిరి,అశోక్, జ్యోతి రెడ్డి, ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, శ్రీనాథ్, అశ్విన్, అనీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితినీ అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలి




**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమీషనర్ జగన్ అధ్యక్షతన గణేష్ నిమర్జనోత్సవ కార్యక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తలెత్తబోయే సమస్యలు మరియూ చేయవలసిన ఏర్పాట్ల విషయమై జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్లో జిహెచ్ఎంసి, లా అండ్ ఆర్డర్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, ఆర్,అండ్, బి, ఆరోగ్య శాఖ మరియు TGSPDCL సభ్యులతో మరియుగణేష్ ఉత్సవ కమిటీ మరియు వివిధ కాలనీల అసోసియేషన్ వారిచే సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సలహాలు సూచనలు స్వీకరించి సమస్యలకు పరిష్కరించవలసిన వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్య ఆదేశాలు జారీ చేశారు, సమావేశంలో పాల్గొన్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ఇతర సభ్యులు, 14 రోజులు జరిగే గణేష్ నిమర్జన కార్యక్రమం కాప్రా చెరువు చర్లపల్లి చెరువు ప్రాంతాల్లో నిమర్జనం ఏర్పాట్లు ,హైటెన్షన్ రోడ్లలో గుంతలు లేకుండా పూడ్చడం, పనులు త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవలసిందిగా అందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు, ఏ ఎస్ రావు నగర్ కార్పొరేటర్ శ్రీమతి శిరీష సోమశేఖర్ రెడ్డి మీర్పేట్ కార్పొరేటర్ ప్రభుదాస్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి ,వివిధ శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మారిన మౌలాలి రోడ్లను మరమ్మతు చేయండి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కంకర తేలి గుంతలమయమై అధ్వాన్నంగా దర్శనమిస్తు న్న మౌలాలి డివిజన్ లోని రహదారులను వెంటనే మరమ్మతు చేయాలని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. శనివారం ఆమె, మల్కాజిగిరి సర్కిల్ ఈఈ లక్ష్మణ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ మాట్లాడుతూ మౌలా లి పరిధిలోని వివిధ కాలనీలలోని రోడ్లు గత కొంత కాలంగా అధ్వాన్నంగా మారాయని, కనీసం పాదచారులు నడవటానికి కూడా వీలు లేకుండా పోయాయని తెలిపారు. ప్రధా నంగా సంతోషిమానగర్ కాలనీ డి మార్ట్ రోడ్, గాంధీనగర్, ద్వారకామయి కాలనీ,ఎం జె కాలనీ, సాయినాథాపురం, ఆర్ కె హెచ్ సిలి కాన్ బేకింగ్ రోడ్, ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు, డిఏవి స్కూల్ మెయిన్ రోడ్డు అధ్వా న్నంగా ఉన్నాయని తెలిపారు. మారు మూల గ్రామాలో కూడా ఇంత అధ్వాన్నంగా రోడ్లు ఉండబోవని, ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రోడ్లన్నీ మరింత అధ్వాన్నంగా మారాయన్నా రు. మౌలాలి ప్రధాన రహదారులు ఉన్నంత అధ్వాన్నంగా, ఏ డివిజన్ లో లేవన్నారు. మల్కాజిగిరి సర్కిల్ లో మిగిలిన 5 డివిజన్ లలో ప్రధాన రహదారులకు డివైడర్లు, ఫుట్ పాత్ లతో సుందరీకరించారని, కానీ మౌలా లిలో ప్రధాన రహదారులు మాత్రం ఎందుకు అభివృద్ధికి నోచుకోవడం లేదని కార్పొరేటర్ ప్రశ్నించారు. త్వరలో గణేష్ నవరాత్రి ఉత్స వాలు, గణనాథుల విగ్రహాల ఊరేగింపులు నిర్వహిస్తుంటారని, గుంతలు తేలిన ఈ రోడ్లపై వినాయక విగ్రహాల ఊరేగింపు ఎలా నిర్వహించుకోవాలన్నారు. ఆ ఊరేగింపులో ఏదైనా జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే దీనికి బాధ్యులు ఎవరని కార్పొరేటర్ ప్రశ్నించారు. ఇకనైనా మల్కాజి గిరి సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు వెంటనే స్పందించి, ప్రధాన రహదారుల మరమ్మతు చేయాలని ఆమె కోరారు. ఇది వరకు బీటీ రోడ్లన్నీ సీఆర్ఎంపీ అనే డిపార్ట్మెంట్ చూసు కునేదని, సంవత్సర కాలంగా సీఆర్ఎంపీ నిర్వీర్యం అయిందని, దానికి కారణం ఎవరు అనేది ప్రజలకు తెలియదు కానీ, మౌలాలి రోడ్ల వల్ల ప్రజలు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే ప్రధాన రహదారులన్నీ మరమ్మతులు చేయించాలని ఈ సందర్భంగా కార్పొరేటర్, ఈఈ లక్ష్మణ్ ను కోరారు.

# అందరి చూపు మట్టి విగ్రహాల వైపే

▶▶ ఏటా పర్యావరణ విగ్రహాలకు పెరుగుతున్న ఆదరణ ▶▶ జాగృతి ఆధ్వర్యంలో వచ్చే నెల 27 వతేదీ పండుగ రోజు 1 రూపాయి కే మట్టి విగ్రహాల పంపిణీ



వనస్థలిపురం,మేజర్న్యూస్ః భారతీయ హిందూ పండుగల పరమార్ధం అంతా మనకు ఆరోగ్యాన్ని పంచే ప్రకృతిని కాపాడుకోవడమేనని, మారుతున్న రుతువులకు అనుగుణంగా ప్రజల దిన చర్యలో రావాల్సిన పర్యావరణ అనుకూల జీవనశైలి మార్పులను పండుగలు జరుపుకోవడం ద్వారా అలవాటులోకి తీసుకురావాలనే సత్ సంకల్పంతో మన పూర్వీకులు పండుగలను రూపొందించారు. వారి ఆశయాలను విషయాలు గ్రహించిన జాగృతి అభ్యుదయ సంఘం 16 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తు ప్రత్యేకించి వినాయక చవితి సందర్భంగా ప్రతి సంవత్సరం కొన్ని వేల మంది భక్తులకు ఒక్క (1) రూపాయికే పర్యావరణ మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తుందని, ఆ ప్రయత్నం సత్ఫలితాలు ఇవ్వడం మొదలైన దగ్గర నుండి మొదటి ముద్ద తరపున పెద్ద మొత్తంలో చిన్నా పెద్ద విగ్రహాలు అందుబాటులోకి తేవాలన్న తలంపుతో విగ్రహాలు తయారీ ప్రారంభించి భక్తులకు సరసమైన ధరలతో అందిస్తున్నామని 6 అంగుళాల నుండి 6 అడుగుల ఎత్తు వరకు మట్టి విగ్రహాలతో పాటు విగ్రహాలు తయారు చేసే మౌల్డ్స్ కూడా ఈ సంవత్సరం వనస్థలిపురం గురుద్వారా రోడ్లోని రామాలయం వేదికగా అందుబాటులో ఉన్నాయని జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. ఏ సామాజిక కార్యక్రమం ఐనా విజయవంతం కావాలంటే సమాజం తోడు కూడా ఉండాలని, ప్రకృతికి సంబందించిన విషయాల్లో ఆ సహకారం అంతంత మాత్రమే ఉండడం కారణంగా కార్యక్రమం స్వయం పోషణ నిమిత్తం వ్యాపారంగా చేయాల్సిన ఏర్పడిందని, సంవత్సరం పొడవునా అనేక కార్యక్రమాల ద్వారా పంచ భూతాలను కాపాడుకోవాలనే మా తాపత్రయాన్ని భక్తులు అర్ధం చేసుకొని సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, ఈ వ్యాపారం ద్వారా స్థానిక చేతి వృత్తుల వారితో పాటు అనేకమంది కార్మిక కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని, వచ్చిన ఆదాయంతో ఒక్క రూపాయికి 40/ రూపాయల విలువ చేసే మట్టి గణపతి విగ్రహాలు కొన్ని వేలు పంచడం, చెట్లు నాటి పెంచడం, పిచ్చుక గూళ్లు, బట్ట సంచులు, తులసి, ఉసిరి, లాంటి ఔషద మొక్కలు కొన్ని లక్షలు పంచడం, అవగాహనా ప్రచార కార్యక్రమాలు చేయడం లాంటివి చేయగలుగుతున్నామని శ్రీనివాస్ తెలిపారు. విగ్రహం ఎత్తులో పోటీ కాకుండా అన్నదానం సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా



కార్యక్రమాలలో పోటీ పడాలని, హానికారక రసాయన రంగులు మాని, పసుపు, కుంకుమ, బియ్యం పిండి, ఆకుల పొడి మిశ్రమం లాంటి సహజ రంగులతో అలంకరించుకొని వినాయక చవితి నవరాత్రులు పర్యావరణ ప్రియంగా జరుపుకుంటూ మన పండుగల ఉద్దేశ్యాలను భావితరాలకు అందించాలని, ఇలా చేయడం వలన అన్య మతస్తులకు కూడా మన మీద అభిమానం పెరిగే అవకాశాలు ఉంటాయని భావన శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# జానపద జన జాతర...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : జానపదమే తెలంగాణ ప్రాణ పదం అంటూ అంతర్జాతీయ జానపద దినోత్సవం సందర్భంగా జానపద జన జాతర కార్యక్రమం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం కోవిదా అర్ట్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన జానపద జాతర కార్యక్రమం సుందరయ్య కళా నిలయం లో సకల కళల కళాకారులు పాల్గొన్నారు రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాబంధువు అనూహ్యారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో నృత్యం నాటకం సంగీతం కళలు ఫోటోగ్రఫీ జానపదం భాషా సాహిత్యం వంటి విభాగాలు కలిపి ఒక సాంస్కృతిక సముదాయాన్ని వెంటనే నిర్మించాలని సాంస్కృతిక కళాశాల ఆడిటోరియాలు కాన్ఫరెన్స్ హాల్ ను ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో మంచి సినిమాలకు ప్రదర్శించే ఏర్పాట్లు మ్యూ జియంలో గ్రంథాలయాలు ఆర్ట్ గ్యాలరీలు ఏర్పాటు చేయాలని తక్షణమే తెలం గాణ జానపద అకాడమీ ఎర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రజా సాం స్కృతిక కేంద్రం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జి. రాములు కార్యదర్శి కె హిమ బిందు, విజ్ఞాన దర్శిని టి రమేష్ నృత్య గురువులు లావణ్య తదితరులు పాల్గొ న్నారు. గురువులకు "గురువందనం" కార్యక్రమం జానపద కళాకారులకు గౌరవ సత్కారం కళాకారులందరికి సర్టిఫికెట్లు మెడల్స్ వేసి అభినందనలు తెలియజేశా

## ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానంలో భాగస్వాములు కావాలి : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానంలో భాగస్వాములు కావాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో కూకట్పల్లి వివేకానంద నగర్, సుభాష్ భవన్ ప్రాంగణం నందు రక్తదాన శిబిరం %-% 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% రక్తదానం చేయడం ద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడబడతాయని అన్నారు. రక్తదానం చేయడం వల్ల రక్త దాత ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని, శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సోదరీమణులు, వివేకానంద నగర్ కాలనీ నివాసులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, రామ్ దేవ్ రావు సీఈఓ యోబు, కల్పన వైద్య బృందం పలువురు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా..!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ లో ,ఖేలో ఇండియా, అస్మిత ఉమెన్స్ తైక్వాండో లీగ్-2025 ను తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు, సుమారుగా 200 మంది ఉమెన్స్ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేసారు, ఈ కార్యక్రమంలో కి ముఖ్య అతిథిగా కృష్ణ రెడ్డి , బైరి ప్రశాంత్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ , బైరి శ్రీవిద్య ప్రశాంత్ గౌడ్ , విచ్చేసి క్రీడలను ప్రారంభించారు కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రం కృష్ణ ,, జనరల్ సెక్రెటరీ మీర్ వహజ్ ఖాన్ , కోశాధికారి వరప్రసాద్ మారుతి ,, రాహుల్, దువ్వూరి గణేష్ ,, నరేష్ గ, సంతోషి ,మొదలగువారు పాల్గొన్నారు.

# ఉత్తర భారతీయుల కార్మికుల సంక్షేమమే లక్ష్యం!!

## ఉత్తర భారతీయ సమాజ్ సేవా సంఘం అధ్యక్షుడు రాజేంద్ర నిషాద్



ముషీరాబాద్ మేజర్ న్యూస్:హైదరాబాద్ మహానగరం జరుగుతున్న భవన నిర్మాణ పనుల్లో ఉత్తర భారత్ తీయుల కార్మికులే అధికంగా పనిచేస్తున్నారని. వారి సంక్షేమమే లక్ష్యంగా తమ సంఘం ముందుకు సాగుతున్నట్లు ఉత్తర భారతీయ సమాజ్ సేవా సంఘం అధ్యక్షుడు రాజేంద్ర నిషాద్ తెలిపారు. శనివారం బాగ్లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరం చుట్టుముట్టు జరుగుతున్న అనేక భవన అంతస్తుల నిర్మాణంలో అత్యధిక పనిచేస్తుంది ఉత్తరాది నుంచి వచ్చిన వలస కార్మికులే అన్నారు. నగరంలో లక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని వారికి ఎలాంటి ఆపదొచ్చిన తమ సంఘము అండగా ఉంటుందన్నారు. అనారోగ్యాలు గురైన వారికి మెరుగైన వైద్యం అందించడానికి సహకారం, ఆర్థిక సమస్యలు పరిష్కరించడానికి తమ సంఘం ఎంతో కృషి చేస్తుందన్నారు..ఈసమావేశంలో సంఘం నాయకులుసునీల్ నిషాద్, అభిమన్యు నిషా,అరుణ్ చౌహాన్ ,లాల్ బహదూర్ నిషాద్,నందలాల్ శర్మ , సంగం నిషాద్ ,జితేంద్ర శర్మ , ప్రదీప్ యాదవ్, మహేంద్ర నిషాద్, స్వామినాథ్ నిషాద్,చంద్రభాన్ చౌహాన్, దశరథ్ గౌడ్, దుర్గా గోస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో సుస్థిర అభివృద్ధిపై ఫైనాన్స్ ఫిన్‌టెక్ సదస్సు




కొండాపూర్ మేజర్ న్యూస్ : కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో "ఫైనాన్స్ %ఽ% ఫిన్‌టెక్ సదస్సు: సుస్థిర అభివృద్ధికి డిస్రప్టివ్ ఇన్నోవేషన్" శీర్షికతో హైదరాబాద్ కొండాపూర్ క్యాంపస్‌లో ఘనంగా సదస్సు జరిగింది. ఈ సదస్సులో పరిశ్రమ, అకాడెమియా, స్టార్టప్ రంగాల ప్రముఖులు, నిపుణులు, అలాగే విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డిజిటల్ యుగంలో ఫైనాన్స్ భవిష్యత్తు, బ్లాక్‌చైన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెండింగ్, సైబర్ సెక్యూరిటీ, సుస్థిర ఫైనాన్స్ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఇమార్టికస్ లెర్నింగ్ సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో ప్రధాన ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, విద్యార్థులు పరిశ్రమ మధ్య చురుకైన ఇంటరాక్షన్‌లు చోటుచేసుకున్నాయి. ప్రోఫిన్‌టెక్ వ్యవస్థాపకుడు రవి టన్నూరు, ఫాస్ట్‌కలాబ్ సహ వ్యవస్థాపకుడు ఆరర్థి, టెక్ మహీంద్రా ఐబియు హెడ్ వినోద్ రెడ్డి పెద్దొల్ల, యునైటెడ్ హెల్త్ గ్రూప్ అసోసియేట్ డైరెక్టర్ యుగ్ మల్లిక్, మాజీ ఏజీఎం ఎస్బిఐ నందూరి రవి కుమార్, మాజీ సీఈవో టాటా ఎక్స్‌పోర్ట్స్ శ్రీనివాసరావు ఆర్యసోమయాజుల వంటి ప్రముఖులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. కేఎల్ డీమ్డ్-టు-బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజి. కొనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ "మా విద్యార్థులను డిజిటల్ ఎకానమీకి సిద్ధం చేసే భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. ఇలాంటి సదస్సులు విద్యార్థులను పరిశ్రమ నిపుణులతో కలిపే వేదికగా నిలుస్తాయి" అన్నారు. ఇమార్టికస్ లెర్నింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అహ్మద్ ఖలీద్ మాట్లాడుతూ "కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్‌తో కలిసి ఈ సదస్సు నిర్వహించడం మాకు గర్వకారణం. ఇక్కడ పంచుకున్న ఆలోచనలు అకాడెమియా ఇండస్ట్రీ భాగస్వామ్యానికి మార్గదర్శకాలు" అన్నారు. రోజంతా కొనసాగిన ఈ సదస్సులో ప్రారంభ సేషన్, థీమాటిక్ ప్యానెల్ చర్చలు, నెట్‌వర్కింగ్, విద్యార్థులు సంస్థల మధ్య ఇంటరాక్షన్ మరియు వాలెడిక్టరీ సేషన్ నిర్వహించబడ్డాయి. బి బి ఏ, ఎంబీఏ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు, ప్రొఫెషనల్స్ చురుకుగా పాల్గొని జ్ఞాన వినిమయానికి ఈ వేదిక ఉపయోగపడ్డది. కాన్ఫరెన్స్ డీన్ ప్రొఫెసర్ (డాక్టర్) ఆనంద్ బేతపూడి, ఛైర్ డాక్టర్ మదిరెడ్డి శ్రీకుమార్, కన్వీనర్ డాక్టర్ వాణి, అధ్యాపకులు, సిబ్బంది సమన్వయంతో సదస్సు విజయవంతమైంది.

# హైదరాబాద్ హెచ్ఐసిసి లో అంతర్జాతీయ యాంత్రిక ఇంజనీరింగ్ మహాసభ 2025

మాదాపూర్ మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా యాంత్రిక ఇంజనీరింగ్ రంగంలో అగ్రగామిగా ఉన్న అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజినీర్లు, తన ప్రతిష్ఠాత్మక ప్రధాన కార్యక్రమమైన అంతర్జాతీయ యాంత్రిక ఇంజనీరింగ్ మహాసభ ప్రదర్శనను అమెరికా వెలుపల తొలిసారిగా భారతదేశంలో నిర్వహించనుంది. ఈ విశిష్టమైన సభ 2025 సెప్టెంబర్ 10 నుండి 13 వరకు హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసిసి)లో జరగనుంది. ఈ మహాసభలో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొననున్నారు. 650కుపైగా పరిశోధనా పత్రాలు, 100కుపైగా సాంకేతిక ప్రదర్శనలు, 1500మంది ప్రతినిధులు ఈ సభలో భాగమవుతారు. ఈ మహాసభలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రిక వ్యవస్థల్లో కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, సుస్థిర రూపకల్పన విధానాలు, అంతర్జాతీయ సామాజిక సవాళ్లలో యాంత్రిక ఇంజనీరింగ్ పాత్ర వంటి అంశాలు చర్చకు వస్తాయి. అదనంగా ఆడిటివ్




తయారీ%-%ముద్రణ, ఆధునిక పదార్థాలు, ఉష్ణ సాంకేతికతలు, అర్ధవాహక తయారీ, పరిశుభ్రమైన శక్తి వ్యవస్థలు తదితర రంగాల్లో తాజా అభివృద్ధులపై ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఇంజనీరింగ్ జ్ఞానాన్ని విస్తరించేందుకు, విద్యా%-%పరిశ్రమల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు, ప్రపంచ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అందించేందుకు ఈ మహాసభ చారిత్రాత్మక వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ మహాసభకు సంబంధించిన నమోదులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

# నేటి తరానికి ఆదర్శప్రాయుడు ఆంధ్ర కేసరి టంగుటూరి



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 23 : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం జీవితం నేటి తరానికి ఆదర్శమని ప్రకాశం అధ్యయన సంస్థ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలు ప్రకాశం అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అనేక సేవలను అందించారని తెలిపారు. ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ.. ప్రకాశం గ్రామ స్వరాజ్యం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేశారని కొనియాడారు. ప్రకాశం అధ్యయన సంస్థ ప్రధాన కార్యదర్శి, ప్రకాశం పంతులు మనవడు టంగుటూరి శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రకాశం విగ్రహం చుట్టూ అనవసరమైన కట్టడాలు రాళ్లు అపరిశుభ్రమైనటువంటి వాతావరణాన్ని చూసి బాధపడ్డారు. ఆంధ్రకేసరి లాంటి స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చే గౌరవం ఇదేనా.. అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని విగ్రహం అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు . కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ నరసింహ రావు, నిరంజన్ సాయి, బసవరాజు, మురళి, శ్రీనివాస్, రంగనాథ హనుమంతరావు, కొండారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఫణిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నాణ్యత, దిగుబడులు పెంచే కామలస్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : గ్రామీణ రైతులకు పంటలో కీటకాల దాడి అంటే పెద్ద భయం. టమోటా, వంకాయ, మిరపకాయ, కొనాల్సి రావడం వల్ల రైతుల ఖర్చులు భరించలేనంతగా పెరుగుతున్నాయి. చిన్న రైతులు అప్పులపాలు అవుతున్నారు. ఇలాంటి కష్టాల్లో ఉన్న రైతులకు ఉపశమనం కలిగించేందుకు బేయర్ కొత్తగా 'కామలస్' అనే పురుగుమందును విడుదల చేసింది. దీని ప్రత్యేకత ఏమిటంటే ఒకసారి వాడితే ఎక్కువ కాలం పంటను రక్షిస్తుంది. వేర్ల ద్వారా మొక్కలోకి వెళ్లి మొత్తం మొక్కను కాపాడుతుంది. కీటకాలు తక్షణమే తినడం ఆగిపోతాయి. పదే పదే మందులు వేసే అవసరం ఉండదు.రైతులు సమయం, డబ్బు, శ్రమను ఆదా చేసుకోవచ్చు. ముఖ్యంగా పంట ప్రారంభ దశలో వాడితే పంట నష్టపోకుండా మంచి దిగుబడి సాధించవచ్చని సంస్థ తెలిపింది.చిన్న రైతుల కోసం 150 మిల్లీ, 300 మిల్లీ లీటర్ల ప్యాక్‌లలో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది. ఆగస్టు నుండి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 11 రాష్ట్రాల్లో రైతులకు ఇది చేరువ కానుంది. రైతు సంఘాల నేతలు మాట్లాడుతూ "చిన్న రైతులకే కీటకాల సమస్య ఎక్కువ. పదే పదే మందులు కొనడం వాళ్లకు సాధ్యం కాదు. ఒకసారి వాడితే ఎక్కువకాలం రక్షించే కామలస్ లాంటి మందులు రైతులకు ప్రాణదాయకం అవుతాయి. దీని వలన ఖర్చు తగ్గుతుంది. రైతులకు ఆదాయం పెరుగుతుంది" అని పేర్కొన్నారు. వ్యవసాయ నిపుణులు కూడా అభిప్రాయపడ్డారు ఈ ఉత్పత్తి రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించడం మాత్రమే కాదు, పంట నాణ్యతను కూడా మెరుగుపరుస్తుందని. అంతేకాదు, దీని వాడకం పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని తెలిపారు రైతుల ఆశలు, దేశ పోషక భద్రత రెండింటికీ తోడ్పడేలా కామలస్ కొత్త దిశ చూపుతుందని వారు అభిప్రాయపడ్డారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ కు ప్రతిష్టాత్మకమైన అవార్డు




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాల ప్రతిష్టాత్మకమైన అవార్డు కైవసం చేసుకుంది. ఈనెల 22, 23 తేదీలలో హైదరాబాదులోని జన్వాడలోని నియో కన్వెన్షన్ లో జరిగిన ఎడ్యుటెక్ ఎక్స్పో -2025 సంవత్సరానికి గాను శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలను ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ డైరెక్టర్ అవార్డుతో మరియు ప్రిన్సిపాల్ అవార్డుతో సత్కరించారు .డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు సుబ్రహ్మణ్యం చేతులమీదుగా అందుకున్నారు. విద్యార్థులకు జీవిత నైపుణ్యాలను అందించడం, విద్యా విధానంలో పాటించే నూతన పద్ధతులకు గాను ఈ అవార్డ్ లభించింది. ఈ అవార్డ్ పాఠశాలకి ఎంతో గర్వకారణం అని పాఠశాల వ్యవస్థాపకులు శిరీష శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి మాటల్లో వ్యక్తం అవుతుంది.

# తక్షణమే డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

## ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని చాలీస్ మఖాన్ లో గత కొన్ని నెలలుగా డ్రైనేజ్ నీళ్లు పొంగుతూ రోడ్ల మీద ప్రవహిస్తుంది. స్థానికుల ఇళ్లలోకి కూడా పోవడంతో స్టానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు విషయంను శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు గారు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తక్షణమే సంబందిత అధికారులు సమస్యను పరిష్కరించి మరలా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎర్రబెల్లి సతీష్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రీతి, ఫజల్, ఫరీదా బేగం, లక్ష్మి, రాములు గౌడ్, జగదీష్, మాధవరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విత్తన గణేశ మూర్తిలను పంపిణీ చేస్తోన్న ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పర్యావరణానికి హితమైన పండుగ వేడుకలను ప్రోత్సహించేందుకు, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ (జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ జీఈఎఫ్ ఇండియా) 10,000 పర్యావరణ అనుకూల విత్తన గణేశ పెట్టెలను పంపిణీ చేయనున్నట్టు ప్రకటించింది. ఈ కార్యక్రమం కింద హైదరాబాద్‌లో 5,000, బెంగళూరులో 5,000 విత్తన గణేశ మూర్తులను పంపిణీ చేయనున్నారు. హైదరాబాద్‌లోని రిడ్జ్ టవర్స్, మై హోమ్ జ్యువెల్, వన్ సిటీ, సాయి మిత్రా టవర్స్, కృష్ణకుంజ్ గార్డినియా, మలేషియన్ టౌన్‌షిప్ రెయిన్ ట్రీ పార్క్, స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్, రెయిన్‌బో విస్టా, జనప్రియ మెట్రోపోలిస్, శాటిలైట్ అపార్ట్‌మెంట్స్, వెర్టెక్స్ ప్రైమ్, రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్-1, 2 వంటి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లకు ఈ విగ్రహాలను పంపిణీ చేయడానికి ప్రత్యేక వాహనాలను ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ మార్కెటింగ్ డిజిఎం చేతన్ పింపాల్‌ఖుటే జెండా ఊపి ప్రారంభించారు. గణేష్ పండుగలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించే సంప్రదాయం సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు కృత్రిమ పెయింట్‌లతో తయారైన విగ్రహాల వల్ల జల వనరులకు నష్టం కలుగుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా, నీటిలో కరిగిపోయే మట్టి విగ్రహాలలో విత్తనాలను పొందుపరచి తయారు చేసిన విత్తన గణేశ మూర్తులను ప్రజలు వేగంగా స్వీకరిస్తున్నారు. నిమజ్జనం అనంతరం వీటిలోని విత్తనాలు మొక్కలుగా పెరిగి పర్యావరణానికి మేలు చేస్తాయి. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ: "మన ఇళ్లలో గణేశుడి మూర్తిని ప్రతిష్టించడం మన సంప్రదాయం. భక్తితో పండుగ జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే అవకాశం కల్పించేందుకు, 10,000 పర్యావరణ అనుకూల విత్తన గణేశ మూర్తులను పంపిణీ చేయాలని నిర్ణయించాం. గత ఆరు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ప్రజల్లో అవగాహన పెంచుతున్నాం. గ్రీన్ గణేశ ద్వారా ప్రజలు పర్యావరణాన్ని కాపాడుతూ ఆనందంగా పండుగ జరుపుకునే స్వేచ్ఛ పొందుతున్నారు" అని అన్నారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు టెలివిజన్ డిజిటల్ మీడియా టెక్నీషియన్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, స్వామి నాయుడు నిర్వహణలో చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌లో "మెగా రక్తదాన శిబిరం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీ ఫెడరేషన్‌కు చెందిన సుమారు 300 మంది కార్మికులు, టెక్నీషియన్స్, కళాకారులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఉదయం 9 గంటలకు ప్రముఖ యాంకర్ ఉదయభాను, నటులు కృష్ణ కౌశిక్, జాకీ, నటి జ్యోతిరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు టీవీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సినీ, టెలివిజన్ కళాకారులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నటులు బాలాజీ, నిరుపమ్, ప్రవీణ్ కడియాల, భావన, ఈటీవీ ప్రభాకర్, శ్రీరామ్, ఆర్.పి. పట్నాయక్, ఉత్తేజ్, లిరిష్, గణేష్ మాస్టర్, యాని మాస్టర్ తదితరులు పాల్గొన్నారు. ఫెడరేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబాల సురేష్ కుమార్, ప్రెసిడెంట్ కే. రాకేష్, జనరల్ సెక్రటరీ పి. విజయ్ కుమార్, ట్రెజరర్ కె. నరేందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ రమేష్ మాస్టర్, సంపత్ మడగల, ప్రసాద్, సలహాదారులు ఈటీవీ మురళి, మేక నర్సింగ్‌రావు, ఇరిగి నర్సింగ్‌రావు, మహిపాల్, సత్య మాస్టర్, అక్కినేని శ్రీధర్, ఉజయ్ కుమార్, బి. శ్రీధర్, మోహన్ సుదర్శన్, చంద్రశేఖర్ రెడ్డి, మణిదీప్ తదితరులు హాజరయ్యారు. ఈ రక్తదాన శిబిరం విజయవంతం కావడంతో చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ నిర్వాహకులు పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు : సిపిఐ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉత్తమ పార్ల మెంటేరియన్, సిపిఐ అగ్రనేత, ఆ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ్ అన్నారు. వినాయక్ నగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ,కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి జీవితమంతా పోరుబాట అని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారన్నారు. రైతులు, కూలీలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం ఆయన తుది వరకు పోరాడారని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు మనమందరం అంకితమై, ఆయన బాటలో మనం నడిచిన ప్పుడే ఆయనకు ఘనమైన నివాళులర్పిం చిన వాళ్ళమవుతామన్నారు. విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా ఆయన అణగారిన ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొని యాడారు. ఈ సందర్భంగా ప్రజా కళాకారుడు



సి.వెంకటాచారి పాట పాడి సుధాకర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పిం చిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి టి. యాదయ్యగౌడ్, సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు, బి.యాదగిరి, జే.రాములు, ఆర్. గిరిజ, ఏం.లింగం, కే.ప్రభాకర్, పి.సత్యనారా యణ, ఎస్.కె అజీజ్, సయ్యద్ యూసుఫ్, సి.కృష్ణ, ఎస్ కాసిం తదితరులు ఉన్నారు.

# నీ చూపులోన వీరజాజి వాన..!!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నవ హృదయ రాగం 3 వ వార్షికోత్సవం జరిగింది. సంస్థ సమర్పణలోఅద్దేపల్లి శ్రీమన్నారాయణ 83వ జయంతి నిర్వహించారు. ఈ వేడుక త్యాగరాయ గానసభలో



జరిగింది. హేమలత ఆర్గనైజర్.. ఆర్ పి పట్నాయక్ శ్రీలీల రామాచారి అతిథులుగా హాజరయ్యారు. :కే.శార్వాణి రాఘవ్ అంజన్ సుహాసిని శోభా సుకుమార్ జవహర్ హేమలత సూరి పాటలు మధురంగా ఆలపించారు. పాటలు ఇవే- ఇవ్వాలండీ ఇదీ అదీ మీరు..మిలమిల మెరిసే తారా నీ ప్రేమలా...నీ చూపులోన విరజాజి వాన...లిటిల్ మ్యూజీషియన్ అకాడమీ ఫ్యామిలీ ఈ వేడుకల్లో పాల్గొనడం విశేషం!సురేష్ రాజేశ్వరి శోభా సుకుమార్ శ్రీనివాస్ పాటలు పాడారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పేద, మధ్య తరగతి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్‌రెడ్డి అన్నారు. ఎంతో కాలంగా పేదలు ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల పంపిణీని 12 సంవత్సరాల తరువాత ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రారంభించడం గర్వించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ఎల్బీనగర్‌లో ఆయన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ పై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తు ప్రభుత్వ సంకల్పానికి తమ మద్దతు తెలుపుతున్నారన్నారు. సెప్టెంబర్ నెల నుండికొత్తగా రేషన్ కార్డులు పొందిన కుటుంబాలు సంందిత రేషన్ దుకాణాల ద్వారా అవసరమైన సరుకులు పొందుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని జైపాల్‌రెడ్డి తెలిపారు.

# బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పాండు యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాల్గొని ప్రసంగించారు . రాష్ట్ర ప్రభుత్వ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక రకరకాల సాకులతో రిజర్వేషన్ లను అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నట్లుగా స్పష్టంగా కనబడుతుంది తెలిపారు. ఇంతకంటే జటిలమైన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, బీసీల రిజర్వేషన్లకు ఆటంకాలు కనిపించడం విచారకరమని అన్నారు . ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బీసీని పోటీలో నిలిపే ఆలోచన రాజకీయ పార్టీలకు లేకపోవడం శోచనీయమని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాలు పోను మిగిలిన అన్ని స్థానాల్లో బీసీలు నాయకులుగా పోటీకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు తాము వెన్నంటి ఉండి ఘన విజయంతో గెలిపించుకుంటామని అన్నారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. అన్ని జిల్లాలు, మండలాల్లో కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి రానున్న ఎన్నికల్లో బీసీ లకు మద్దతుగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంధ్యారాణి, కాశీనాథ్ ముదిరాజ్ ,విజయ్ మహేంద్ర, లీగల్ సెల్ జే అరుణ్ కుమార్, దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి నర్సింలు ముదిరాజ్ ,లోకపల్లి భీమేష్, రమేష్ ,ఎం ఆంజనేయులు, సురేందర్ ,వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల విస్తృత సాయి సమావేశం విజయవంతం చేయాలి..

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవీ రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాని డివిజన్లోని బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అందరూ ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు కోరారు. వివేకానందనగర్ డివిజన్ మాధవరం నగర్ కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో కార్పొరేటర్ రోజా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం



మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం 125 గాజుల రామారం డివిజన్ ఒక్షిత్ హిల్ వ్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలో వీధి దీపాలను ఏర్పాటు చేయని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఒక్షిత హిల్ వ్యూ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే మంజీరా నీటి సరఫరాతో పాటు సిసి రోడ్డు పనులను చేపట్టి పూర్తి చేశామని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కృష్ణ గౌడ్, సలహాదారులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగరాజు, అరుణకుమారి, ప్రధాన కార్యదర్శి టీవీఎన్.కుమార్, సంయుక్త కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి కె. శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి కెవి. విజయ్ కుమార్, ఐటీ వింగ్ కృష్ణ సాగర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సురేందర్, కమలాకర్ రెడ్డి, స్మృతి రంజాన్, చంద్రమోహన్, షేక్ ఖలీల్, ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాంగ్రెస్ నేతల శ్రమ దానం

## – జూబ్లీహిల్స్‌లో హస్తం గెలుపు మనందరికి అండ – కార్పొరేషన్ చైర్మెన్ మువ్వ విజయ్ బాబు

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్. ప్రజలకు ఎలా మంచి జరుగుతుందో ఆ దిశగా పనులు చేపట్టడమే కాంగ్రెస్ పార్టీ ఎజండా అని తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మువ్వ విజయ్ బాబు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానతో కలిసి శనివారం బోరబండ డివిజన్ స్వారాజ్ నగర్‌లో విజయ్ బాబు పర్యటించారు. అక్కడ పేరుక పోయిన చెత్త అలాగే మట్టి కుప్పలను గమనించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుభ్రం చేశారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి విజయ్ బాబు మాట్లాడుతూ గత స్వార్ధపూరిత పాలనలో ఎన్నో ఇబ్బందులు పడ్డ ప్రజలకు మనం అండగా ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరముంది. ఈ మేరకు బాబా ఫసియుద్దీన్‌తో పాటు వారి సతీమణి హబీబా సుల్తాన సైతం ప్రజలకు తోడుగా ఉంటు బస్తీలలో ఉన్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మనం చేస్తున్న ప్రజా శేయస్సు కార్యక్రమాలకు బలం చేకూరలంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రానున్న ఉప ఎన్నికల్లో హస్తం



పార్టీ గెలుపే మార్గమని దిశ నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రికెట్ బ్యాట్ కోసం సహస్రను చంపేశాడు

- కూకట్‌పల్లి కేసులో షాకింగ్ నిజాలు
- ఓ పిల్లోడు ఇచ్చిన క్లూతో నిందితుడు దొరికాడు
- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడి






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కూకట్‌పల్లిలో సంచలనం సృష్టించిన చిన్నారి సహస్ర హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. ఖరీదైన క్రికెట్ బ్యాట్ కోసం... పక్కింట్లో ఉండే 14 ఏళ్ల బాలుడే ఈ దారుణానికి పాల్పడ్డాడని కేసు వివరాలను సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి మీడియా సమావేశంలో వెల్లడించారు. విచారణలో నిందితుడు వెల్లడించిన విషయాలు విని అధికారులు సైతం దిగ్భ్రాంతికి గురయ్యారని అన్నారు.ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. ఆ బ్యాట్‌ను ఎలాగైనా దొంగిలించాలని మూడు రోజులుగా పథకం వేశాడు. ఇందులో భాగంగా, ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి గోడ దూకి లోపలికి ప్రవేశించాడు. అనుకున్న విధంగానే బ్యాట్‌ను తీసుకుని వెళుతుండగా సహస్ర అతడిని గమనించి అడ్డుకుంది.బయటకు పారిపోవడానికి ప్రయత్నించిన బాలుడి చొక్కాను సహస్ర గట్టిగా పట్టుకుంది. దీంతో భయపడిపోయిన నిందితుడు బాలికను బలంగా పక్కకు నెట్టేశాడు. ఈ క్రమంలో సహస్ర మంచంపై పడిపోయింది. ఆ తర్వాత నిందితుడు తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె పై విచక్షణారహితంగా దాడి చేసి, అక్కడి నుంచి బ్యాట్‌తో సహా పరారయ్యాడు.తొలుత ఈ కేసులో పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు నిందితుడు ప్రయత్నించినట్లు సీపీ తెలిపారు. అయితే, లోతైన దర్యాప్తులో అసలు నిజాలు బయటపడ్డాయని పేర్కొన్నారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్ప అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లు పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లు పోలీసులు తెలిపారు.ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేలు కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేలు బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.ప్రకాశం జిల్లాకు చెందిన దంపతులు కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి కూకట్‌పల్లి, సంగీత్‌నగర్‌లో హత్యకు గురైన బాలిక ఇంటి సమీపంలోని అపార్ట్‌మెంట్లో అద్దెకు ఉంటున్నారు. కుటుంబ పెద్ద కిరాణా దుకాణం నడిపి, నష్టాలు రావడంతో మూసివేశారు. ఆయన భార్య గచ్చిబౌలిలోని ప్రైవేటు ల్యాబ్‌లో పనిచేస్తున్నారు.నిందితుడైన బాలుడిని జువైనల్ హోంకు తరలించారు పోలీసులు. అంతకుముందు అతడిని జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరిచారు.

## ఖజానా జ్యువెలరీ చోరీ కేసు.. మరో ఇద్దరు గుజరాత్‌లో అరెస్టు








మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లోని చందానగర్ ఖజానా జ్యువెలరీలో చోరీ కేసులో పోలీసులు మరో ఇద్దరినీ సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రిన్స్‌కుమార్ భారతి, రోహిత్‌కుమార్ రజాక్‌లను గుజరాత్‌లో అదుపులోకి తీసుకున్నారు.ఈ ఇద్దరు బిహార్‌కు చెందినవారని పోలీసులు వెల్లడించారు.వారి వద్ద నుంచి 900 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 12వ తేదీన చందానగర్ ఖజానా జ్యువెలరీలో దుండగులు దోపిడీకి పాల్పడిన విషయం తెలిసిందే. జ్యువెలరీలోని ఉద్యోగిపై కాల్పులు జరిపిన దొంగల ముఠా చోరీ చేసి పరారైంది. ఈ కేసులో ఇప్పటివరకు ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు తెలిపారు.

## కాలనీ పార్క్ వివాదంపై స్పందించిన మాజీ మంత్రి



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అమీర్ పేట డివిజన్ లోని శివబాగ్ కాలనీ పార్క్ వివాదంపై స్పందించారు.కొంతమంది ఈ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని కాలనీ ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో శనివారం ఆయన పలు శాఖల అధికారులతో కలిసి శివబాగ్ కాలనీని సందర్శించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పార్క్ స్థలం పూర్తిగా శివబాగ్ కాలనీకే చెందుతుందని ఆయన స్పష్టం చేశారు.కాలనీ ప్రజల ఆహ్లాదం కోసం పార్క్‌ను పచ్చదనంతో అభివృద్ధి చేశామని, ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేశామని చెప్పారు.ఈ స్థలాన్ని వదులుకునే ప్రసక్తే లేదని,అవసరమైతే కాలనీ వాసులతో కలిసి ఆందోళన చేపట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నానని అన్నారు.2011లోనే కోర్టు ఈ స్థలంపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని కాలనీవాసులు ఎమ్మెల్యేకు తెలిపారు.జీహెచ్ఎంసీ అధికారులు,స్టాండింగ్ కమిటీ ఈ విషయంలో చొరవ చూపాలని ఎమ్మెల్యే కోరారు.కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను తలసాని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,డిసి జయంత్, డిఇ వాసుదేవరెడ్డి,వాటర్ వర్క్స్ జిఎం ప్రభాకర్,హార్టికల్చర్ అధికారి జ్యోత్స్న, అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు,శివబాగ్ కాలనీ ప్రతినిధులు రాజు,సంజీవరావు,జట్నాని,రామ్ నివాస్ బన్సాల్,సుబ్బయ్య,అనిల్ చౌదరి,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషన్ సెక్షన్‌లో
పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# లోక కళ్యాణం కోసం మహా కుంకుమార్చన పూజలు



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో శ్రీ విద్యా దశ కోటి మహా కుంకుమార్చన పూజలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ పూజల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారణాసి నుంచి వచ్చిన శ్రీ శ్రీ శ్రీ స్వామి అభిషేక్ బ్రహ్మచారి పర్యవేక్షణలో ఈ కుంకుమార్చన పూజలు మూడు రోజుల పాటు జరుగుతాయని నిర్వాహకులు సింధూరపు కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం స్వామీజి మాట్లాడుతూ అమ్మవారి స్తోత్రాలను పఠించినా, పలికినా ఆ ప్రాంతాల్లో మంచి జరగడంతో పాటు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం చేసే ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా వేలాది మంది మహిళలు పాల్గొంటున్నారని అన్నారు. రాజరాజేశ్వరి దేవి, లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారికి కుంకుమార్చనల్లో భాగంగా స్తోత్రాలను 100 కోట్ల సార్లు దేశమంతా పలికించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని స్వామీజి నిర్వహిస్తున్నారని అందులో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే 27 సార్లు ఈ కార్యక్రమాలు నిర్వహించారని వారు తెలిపారు. నగరంలో జరిగే ఈ కుంకుమార్చన వేడుకల్లో సుమారు నిత్యం వెయ్యి మంది పాల్గొని 10 కోట్ల సార్లు అమ్మవారి స్తోత్రాలను పలుకుతారని యువ చేతన నేషనల్ కన్వీనర్ రోహిత్ కుమార్ సింగ్ వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహా కుంకుమార్చనలో వెయ్యి మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్వేష్, అనంత లక్ష్మి, కరాటే కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# న్యూస్ లీడర్లు భాషపై పట్టు సాధించాలి

## ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 23: న్యూస్ లీడర్లు తెలుగు భాష పై పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ శాసనమండలి సభ్యుడు శ్రీపాల్ రెడ్డి అన్నారు. మహిళలు సమాజంలో అన్నిరంగాల్లో ఆరితేరడంతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో కూడా తమ ప్రత్యేకతను చాటుకుంటూ ఆయా ఛానళ్లలో వార్తలను వీక్షికులకు ఎంతో ఆసక్తికగా అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రాజ్ఞిక ఫౌండేషన్, ప్రాజ్ఞిక ఆర్ట్స్ అకాడమీ, సీల్ వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీపాల్ రెడ్డి పాల్గొని వివిధ ఛానల్ లో పనిచేస్తున్న యాంకర్లకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా న్యూస్ రీడర్లు నిలుస్తారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ.. సరళమైన భాషలో అర్థమయ్యే రీతిలో ప్రజలకు చేరవేయడం అభినందనీయమన్నారు. అనంతరం మానవతా విలువలకు ప్రేరణనిస్తున్న మహోన్నతుడు డా. కూచిపూడి బాబూ రావును ఘనంగా సత్కరించారు .సభకు ముందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పారిజాత నేతృత్వంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించాయి. కార్యక్రమంలో ప్రముఖ సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, సీనియర్ జర్నలిస్ట్ పురుషోత్తం సంస్థ కార్యదర్శి పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. స్థానికంగా నెలకొన్న ప్రతి సంవత్సర పరిష్కారం చూపుతూ, ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

# అంబులెన్స్‌లో ప్రసవం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఒరిస్సాకు చెందిన గుల్సర్ అనే గర్భిణి పెద్దంబర్‌పేటలో నివాసం ఉంటోంది. శనివారం ఉదయం పురిటినొప్పులు రాగా వారు 108కి కాల్ చేశారు. సదరు మహిళను 108 సిబ్బంది హయత్ నగర్ సీహెచ్ సీకి తరలిస్తుండగా మార్గం మధ్యలో నొప్పులు అధికం కాగా, సిబ్బంది ఎస్కే అమ్జద్ అంబులెన్స్‌లో డెలివరీ చేశారు. మగ బిడ్డకి జన్మనివ్వగా, సీహెచ్ సీలో చేర్చారు. తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని అమ్జద్, డ్రైవర్ రాముడు తెలిపారు.

# హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు

- వందేళ్ళ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం
- హైడ్రాపై ప్రజలకు మరింత క్లారిటీ రావాలి
- టీయూడబ్ల్యూజే 'మీట్ ది ప్రెస్'లో హైడ్రా కమిషనర్ రంగనాథ్



హిమాయత్‌నగర్ : హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడ లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైడ్రా ఒకటి రెండేళ్లకు పరిమితం కాదని వందేళ్ళ ప్రణాళికతో ముందుకు వెళుతున్న సంస్థ అని, హైడ్రాపై ప్రజలకు మరింత క్లారిటీ రావాలని అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో శనివారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఏడాది కాలంలో హైడ్రా 'మహానగర అభివృద్ధి – ఆటంకాలు' అనే అంశంపై నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమానికి రంగనాథ్ హాజరై మాట్లాడారు. గత ఏడాది జూలైలో ప్రభుత్వం హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా)ను ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. సీఎస్ఆర్ పేరుతో చెరువులను అక్రమించుకోడానికి ప్రయత్నం చేశారని, అలాంటి ఉద్దేశం ఉన్న వాళ్ళను రానివడం లేదని అన్నారు. అన్ని సాంకేతిక ఆధారాలతో చెరువుల ఎఫ్ టీఎల్ మార్క్ చేస్తున్నాం అన్నారు. చెరువుల వద్ద భూముల ధరలు కోట్లు పలుకుతున్నాయని అన్నారు. జిహెచ్ఎంసి యాక్ట్ లో మార్పులు చేసి తమకు సంబంధించిన అధికారాలు ప్రభుత్వం కల్పించిందన్నారు. తక్కువ సిబ్బంది ఉన్నప్పటికీ భాగానే చేస్తున్నాం అన్నారు. తమ వైపు తప్పు జరిగితే సమీక్షించుకుంటమని, హైడ్రాకు ప్రభుత్వం నుంచి చాలా సపోర్ట్ ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు చాలా సహకరిస్తున్నారని వివరించారు. వరదల్లో కొన్ని ప్రాంతాల్లో సివెజ్ మురుగు వస్తుందని, అలాంటి విషయాల్లో పరిష్కారం కోసం పని చేయడం ముఖ్యమని భావిస్తున్నామన్నారు. హైడ్రాకు డిజాస్టర్ మేనేజ్మెంట్ ముఖ్యమైన విషయంఅని, పర్యావరణం పరిరక్షణ కోసం ఎక్కువ పనిచేస్తున్నాం అన్నారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులను చేస్తున్నాం అన్నారు. వర్షం లేనప్పుడు హైడ్రా సిబ్బందిచే నాలాలు, మ్యాన్ హోల్స్ క్లీన్ చేయిస్తున్నామని తెలిపారు. చెరువుల్లో కూల్చి వేతల సమయంలో చాలా ఆరోపణలు వచ్చాయన్నారు. బతుకమ్మ కుంట, కూకట్పల్లి చెరువులను బాగా అభివృద్ధి చేస్తున్నామని, దీంతో అక్కడి వారు సంతోషిస్తున్నారని తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ లో ఫోర్ కాస్ట్ లో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని, కానీ ఇప్పుడు చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగ పడుతుందన్నారు. 60 నుంచి 65 శాతం చెరువులు మాయం అయ్యాయని తెలిపారు. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయని, వాటిని అడ్డుకోవాలన్నారు. సీఎస్ఆర్ కింద చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. చెరువుల మాదిరిగా నాలాలు కబ్జాలు నిరోధించేందుకు వాటిని నోటిఫై చేస్తాం అన్నారు. నాలాలు డెవలప్ చేయాలని ప్రభుత్వం డిసైడ్ చేసిందన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ ఈ కార్యక్రమానికి మోడరేటర్ గా వ్యవహరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ స్వాగతం పలికారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి స్వాగతోపన్యాసం చేసారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్, కార్యదర్శి హమీద్ షౌకత్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్ లతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెందిన దాదాపు 90 మంది జర్నలిస్టులు హాజరయ్యారు.

# మన్సూరాబాద్ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శనివారం మన్సూరాబాద్ డివిజన్ లోని ఆగమయ్య కాలనీ, కాస్మో పాలిటన్ కాలనీ, మన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్, వీకర్ సెక్షన్ కాలనీల్లో జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆగమయ్య కాలనీలో నిర్మిస్తున్న ఓపెన్ వాటర్ డ్రైన్ లైన్ త్వరగా పూర్తి చేయాలని, కాస్మో పాలిటన్ కాలనీలోని పార్కు అభివృద్ధికి కంచాలను రూపొందించాలని, వీకర్ సెక్షన్ కాలనీలో డ్రైనేజీ లైన్ పనులు త్వరగా మొదలుపెట్టాలని, మన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్(కామిని కాంత) వీకర్ సెక్షన్ కాలనీ, కుమ్మరి బస్తిలలో ఆగిపోయిన కమ్యూనిటీ హాల్లకు నిధులు కేటాయించిలని కోరారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వారి వెంట ఉన్న అధికారుల దగ్గర వివరాలు తీసుకొని ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.నాయకులు జగదీష్ యాదవ్, నర్సింహా గౌడ్, పలు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మెడికవర్ ఎలివేట్ ఈ ఎన్టి సమ్మిట్

## రైనాలజీ, స్కల్ బేస్ సర్జరీపై అంతర్జాతీయ నిపుణుల విశేషాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మెడికవర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ, ఆగస్టు 23, 24 తేదీల్లో హైదరాబాద్ టి హబ్ లో "ఎలివేట్ ఈఎన్టి సమ్మిట్ 2025" రెండవ ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. రైనాలజీ,స్కల్ బేస్ సర్జరీ: ఫండమెంటల్స్ టు ది ఫ్రంటియర్" అనే ప్రధాన థీమ్‌తో ఈ రెండు రోజుల సిఎంఈ (కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్) ప్రోగ్రామ్ ను రూపకల్పన చేశారు. ఈ సందర్భంలో అనేక దేశీయ, అంతర్జాతీయ నిపుణులు పాల్గొని ఈ ప్రత్యేక రంగంలోని తాజా పరిణామాలను పంచుకున్నారు. ఎలివేట్ ఈఎన్టి వంటి మెడికల్ సమ్మిట్లు వైద్యులకు అకడమిక్ పరిజ్ఞానం అందించడమే కాకుండా,రోగులకు కూడా ఉపయోగకరమైన ఫలితాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.కొత్త పద్ధతులను నేర్చుకోవడం,అత్యాధునిక శస్త్రచికిత్సా సాంకేతికతలను అవలంబించడం ద్వారా ఈఎన్ టి సర్జన్లు మరింత కచ్చితమైన నిర్ధారణలు, తక్కువ ముట్టడితో చికిత్సలు, వేగవంతమైన రికవరీ మంచి ఆరోగ్య ఫలితాలను రోగులకు అందించగలరు. సమ్మిట్‌లో డిడాక్టిక్ లెక్చర్లు, కీలక ప్రసంగాలు, సింపోసియా, ఇంటరాక్టివ్ డిస్కషన్స్ జరిగాయి. ప్రత్యేక ఆకర్షణగా డాక్టర్ లకోపో డల్లాన్ "ట్రాన్స్‌ఆర్బిటల్ అప్రోచెస్"పై ఆన్‌లైన్ అంతర్జాతీయ లెక్చర్ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికోవర్ హాస్పిటల్స్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఏ. శరత్ రెడ్డి అన్నారు: "మెడికవర్‌లో మా లక్ష్యం నిరంతర విద్యా సంస్కృతిని పెంపొందించడం. వైద్యులు గ్లోబల్ నలెడ్జ్‌తో శక్తివంతం అవుతున్నప్పుడు, దాని చివరి లబ్ధిదారులు రోగులే. వారికి మరింత సురక్షితమైన, ప్రభావవంతమైన, కరుణతో కూడిన చికిత్స అందుతుంది. ఈ సమ్మిట్ మా ఆ దృక్పథానికి ప్రతిబింబం అన్నారు. సమ్మిట్ ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్, మెడికవర్ హాస్పిటల్స్‌లో కన్సల్టెంట్ ఈఎన్టి సర్జన్ డాక్టర్ సంపూర్ణా ఘోష్ అన్నారు: "ఈ సంవత్సరం రైనాలజీ మరియు అన్టీరియర్ స్కల్ బేస్ సర్జరీపై దృష్టి సారించడానికి జాతీయ, అంతర్జాతీయ నిపుణులను ఒక వేదికపైకి తీసుకువచ్చాం.తాజా జ్ఞానం, పద్ధతులు పంచుకోవడం ద్వారా భారతదేశంలో ఉన్న రోగులకు ప్రపంచస్థాయి వైద్య సేవలు అందించే అవకాశాన్ని కల్పిస్తున్నాం అన్నారు. ఈ సమ్మిట్‌లో డాక్టర్ నారాయణ జయశంకర్, డాక్టర్ నిషిత్ జే షా, డాక్టర్ అమిత్ కేశ్రి, డాక్టర్ డి.ఎస్. దినదయాల్, డాక్టర్ ఎస్. శ్రీనివాస్ కిషోర్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ వంశీ కృష్ణ వంటి ప్రముఖులు పాల్గొని, మెడికవర్ హాస్పిటల్స్ వైద్య రంగాన్ని ముందుకు తీసుకెళ్లే కృషిలో భాగమయ్యారు.

# 30 నుంచి హైదరాబాద్ శిల్పకళ వేదికలో మాగ్నమ్ ఓపస్‌ప్లే హమారే రామ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:1 ప్రముఖ థియేటర్ సంస్థ ఫెలిసిటీ థియేటర్ గర్వంగా "హమారే రామ్" ను ప్రదర్శిస్తుందని ఫెలిసిటీ థియేటర్ నిర్మాత రాహుల్ భుచర్ తెలిపారు.ఇది పురాణ నిష్పత్తిలో థియేట్రికల్ కోలాహలం అని, గౌరవ్ భార్ద్వాజ్ దర్శకత్వం వహించిన ఈ మాగ్నమ్ ఓపస్ రామాయణం నుండి అపూర్వమైన దృశ్యాలను ప్రదర్శిస్తు ఒదన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ వేదికపై చిత్రీకరించలేదని, ప్రముఖ బాలీవుడ్ లు మినరీ అషూటోష్ రావన్ రావన్, ప్రశంసలు పొందిన నటుడు రాహుల్ ఆర్ భువర్ లార్డ్ రామ్, లార్డ్ హనుమాన్ పాత్రలో డానిష్ అక్తర్, లార్డ్ శివునిగా తారూన్ ఖన్నా, మాటా సీటాగా హార్లీన్ కౌర్ రేఖి, సురీ దేవాగా కరణ్ శర్మ. సెలబ్రిటీ నటులు ఇందులో భాగమయ్యారన్నారు. భారతదేశం అంతటా నగరాల్లో పూర్తి ప్రదర్శనలు, థియేట్రికల్ "హుమారే రామ్ ను ఆదరించినట్టు చెప్పారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఆగస్టు 30, 31 తేదీలలో ప్రదర్శించనున్నట్టు చెప్పారు.శ్రవణ అనుభవాన్ని పెంచుకున్న ప్లేబ్యాక్ మాస్ట్రోస్ కైలాష్ ఖేర్, శంకర్ మహాదేవన్ మరియు సోను నిగమ్ "హమారే రామ్" కోసం ప్రత్యేకంగా వారి స్వరాలను అసలు కంపోజిషన్ స్కోర్ప్టెడ్‌కు అందిస్తారన్నారు. ఈ గొప్ప థియేట్రికల్ అనుభవం అసాధారణమైన ప్రదర్శనలు, శక్తివంతమైన సంభాషణలు, ఆత్మ-కదిలించే సంగీతం, శక్తివంతమైన కొరియోగ్రఫీ, సున్నితమైన దుస్తులు మరియు అత్యాధునిక లైట్లు లాంటి ఫీచర్లతో వస్తుందన్నారు."హమారే రామ్" రామాయణం నుండి చెప్పలేని కథలను ప్రత్యేకంగా వెల్లడించిందన్నారు. ఈ స్మారక ఉత్పత్తి వేదికపై రామాయణం యొక్క అన్‌టోల్డ్ అధ్యాయాలను విప్పుతుందని, లైట్లు, నేపథ్య స్కోర్‌లు, నేతృత్వంలోని బ్యాక్‌డ్రాప్‌లు, ఉత్కంఠభరితమైన వైమానిక చర్యలు మరియు హైటెక్ విఎఫ్ఎక్స్ మ్యాజిక్ "హమారే రామ్" సొంతమని, కేవలం వినోదం మాత్రమే కాదుబీ ఇది సాంస్కృతిక వేడుక, మరపురాని అనుభవాన్ని సృష్టించడానికి చరిత్ర మరియు సంస్కృతిని సజావుగా మిళితం చేస్తుందని వివరించారు.

# జలమండలిలో ఏకమైన కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు

### ఐ.ఎన్.టి.యు.సి గొడుగు కింద పని చేయాలనీ నిర్ణయం

### హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా మొగుళ్ల రాజి రెడ్డి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్ ఉద్యోగుల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించేందుకు, మెరుగైన పని పరిస్థితులను కల్పించడానికి, కార్మికుల సేవలను సమర్థవంతంగా అందించేందుకు యాజమాన్యంతో సమన్వయంగా పనిచేయడానికి కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు ఐ.ఎన్.టి.యు.సి గొడుగు కింద పని చేయాలనీ నిర్ణయించామని హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి. ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా మొగుళ్ల రాజి రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్ ఉద్యోగ, కార్మికులు హెచ్ ఎం డబ్లు ఎస్ ఎస్ బి ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) ఐఎన్.టి.యు.సి బ్యానర్ కింద ఐక్యంగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్ నారాయణగూడలోని ఐఎన్.టి.యు.సి కార్యాలయంలో శనివారం జరిగిన కాంగ్రెస్ అనుబంధ జలమండలి కార్మిక సంఘాల సమావేశంలో శ్రామిక శక్తి సమిష్టి ప్రయత్నాలకు నాయకత్వం వహించడానికి హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా మొగుళ్ల రాజి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా టి.పి.రాఘవేంద్ర రాజ్, ఎ.శ్రావణ్ కుమార్, మొహమ్మద్ జహంగీర్,



బి.దేవేందర్, చంద్రశేఖర్, సయ్యద్ అక్తర్ అలీ, బి.నర్సింగ్ రావు, ఎం.రాజా, బి.జైరాజ్, సురేష్ బాబు, కె.రామరాజు, బి.భూమయ్య లను ఎన్నుకున్నారు. ఐఎన్.టి.యు.సి నాయకత్వంలో అనుబంధ సంఘాలన్నీ ఐక్యత, పారదర్శకత, నిబద్ధతతో పనిచేయాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా మొగుళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ జలమండలి గుర్తింపు సంఘమైన బిఆర్ఎస్ అనుబంధ బి.ఆర్.టి.యు నేతల చేతకాని తనం వల్ల ఓవర్ టైమ్ చేసిన కార్మికులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అదనంగా పనిచేసిన కార్మికులకు ఓవర్ టైమ్ (ఓటి) అలవెన్స్ చెల్లించేందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మరియు జలమండలి ఎండి దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఇప్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. దీనితోపాటు యాజమాన్యంతో పరిష్కారం కాని కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు.

ఖైరతాబాద్ మహాగణపతి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శనివారం ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ అడక్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేసిన అశోక్ ( బాక్సర్), మహేందర్ బాబు, మహేష్ యాదవ్ లు .
**సోమాజిగూడ/మేజర్ న్యూస్:**



# పేద విద్యార్థులకు మ్యాట్రెస్ లను పంపిణీ







దుండిగల్ మేజర్ న్యూస్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్త వారి సౌజన్యంతో శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ తాండా-1లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ 100 బెడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా విలువలకు పెద్దపీట వేసే ప్రయోజనంతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్త వారు చేస్తున్న సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిఎండి దీపక్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మి, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ రవీందర్, సిఎస్ఆర్ ప్రొఫెషనల్ సైక్లిస్ట్ గ్రూప్ భీమ్ సింగ్ నాయక్, సిఎస్ఆర్ అడ్వైసర్ గడిలా ప్రవీణ్, వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, అడ్వకేట్ విజయ గోపాల్ రావు, హెడ్ మాస్టర్లు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, మరియు స్థానిక నాయకులు వెంకటేష్ నాయక్, మహేష్ నాయక్, రోషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి పాటల తొట్టిగ్యాంగ్!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తొట్టి గ్యాంగ్ సంస్థ పాటలలో గానసభలో సందడి చేసింది.నల్లా అలివేలుమంగా యోగిత సూర్య సిద్దు మోహన్ వెంకీ అభీఖ్య సత్య దీప్తి రేణుక పద్మ...పాటలు ఆలపించారు కొడితే కొట్టాలిరా 6 కొట్టాలి- శీర్షికన పాటలు హుషారుగా సాగింది కొడితే కొట్టా లలిత ప్రియ కమలం విరిసింది..చిలుకా క్షేమమా. జివ్వుమని కొండ గాలి..పాటలను సింగర ఆలపించారు

## జస్టిస్ బి సుదర్శన్‌రెడ్డి పేరు ఖరారు సమంజసమైనది డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుప్రీమ్‌కోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని మల్లిఖార్జున ఖర్గే ప్రకటించడం పట్ల కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఫోరం నేషనల్ సెక్రటరీ డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వెంగళరావు నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ అదనపు న్యాయమూర్తిగా గౌహతి హైకోర్ట్ న్యాయ మూర్తిగా సుప్రీం కోర్ట్ న్యాయపూర్తిగా, గోవా రాష్ట్రంలో తొలి లోకాయుక్తగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి విశేష సేవలందించారన్నారు. సుదర్శన్‌రెడ్డి తెలంగాణ కోసం పోరాటం చేసిన వ్యక్తి అని సామాజిక న్యాయం, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణలో ప్రత్యేక గుర్తింపు పొందరని అటువంటి వక్తి ఉపరాష్ట్రపతి పదవికి అన్ని విధాలుగా అర్హులని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆయన పేరు ప్రకటించడం సమంజసమైనదని డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి అన్నారు.

# శ్రీ వివేకానంద నగర్ సమస్యలు పరిష్కరించండి

## బండి రమేష్‌కు దేవరింటి మస్తాన్‌రెడ్డి వినతిపత్రం



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వి.టీమ్ అధ్యక్షులు దేవరింటి మస్తాన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసి, హైడ్రా, విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి శ్రీ వివేకానంద నగర్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. శ్రీ వివేకానంద నగర్‌లో కాలనీకి సంబంధించిన కమ్యూనిటీహాలల్‌ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వార్డు ఆఫీసును మరో ప్రాంతానికి తరలించాలని, రోడ్ నెంబర్1 చిన్న వర్షానికే మునిగిపోతుందని అన్నారు. గట్టి వర్షం కురుస్తే వరదనీరు ఇండ్లలోకి చేరుతుందని అన్నారు. హైడ్రా అధికారులతో మాట్లాడి వరదముంపు సమస్యను పరిష్కరించాలని బండి రమేష్‌కు మస్తాన్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, చిన్న వర్షం వచ్చినా డ్రైనేజీలు పొంగి మురుగు నీరుతో ప్రజలు అవస్తలు పడుతున్నారన్నారు. పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్‌పై మూతలు సరిగా లేవని, మ్యాన్ హోల్స్‌పై మూతలు ఏర్పాటు చేయాలని కోరారు. పవర్‌కట్స్ పెరిగిపోయాయని వాటిని నియంత్రించాలని కోరారు. కాలనీలో స్ట్రీట్ లైట్లు సరిగా వెలగటం లేదని, రాత్రి వేళల్లో అంధకారంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.టీమ్ ప్రధాన కార్యదర్శి రవీందర్ ముదిరాజ్, జనార్ధన్‌చారి, ఆర్.సత్యనారాయణ, రమేష్ ఆచారీ పాల్గొన్నారు.

### 63 డిమాండ్లతో కార్యచరణ నోటీసును సమర్పించిన తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్ జిల్లా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జేఏసి చైర్మన్ ఎస్.విక్రమ్‌కుమార్ ,కన్వీనర్ ఎం.బి. కృష్ణయాదవ్‌ల నేతృత్వంలో వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగులకు సంబంధించిన 63 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి రూపొందించిన కార్యచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తగిన నోటీసు రూపంలో అందజేశారు. ఐదు పెండింగ్ డి.ఏ.లను వెంటనే విడుదల చేయాలని,ఈ.హెచ్.ఎస్.ను అమలు చేయాలని,ఓ.పి.ఎస్. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,51శాతం ఫిట్‌మెంట్‌తో పి.ఆర్.సి.ని అమలు చేయాలని,సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని,భాగ్యనగర్ టిఎన్‌జివోలకు గచ్చిబౌలి హౌసింగ్ స్థలాలను కేటాయించాలని, జి.వో.నెం.317వల్ల నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని,వివిధ శాఖల్లో పెండింగ్‌లోనున్న ప్రమోషన్లను పూర్తి చేయాలని,కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎం.ఈ.ఓ. పోస్టులను మంజూరు చేయాలని,29 రోజుల సమ్మెలో పాల్గొన్న ఎస్.ఎ స్.ఏ. ఉద్యోగులకు జీతాలను మంజూరు చేయాల ని,సెప్టెంబర్,1వ తేదిని పెన్షన్ ద్రోహ దినోత్సవంగా పాటించాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ .హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్హాడి శ్రీనివాస్,ఎం. ఏ. ఖాదర్,కోటాజీ,నర్సింగ్‌రావు, జి. ఆశన్న, శ్రీరాములు,రాజేందర్, రమణ,వెంకటరమణరెడ్డి, డా. రవికుమార్, నర్సింహులు, సుధీర్, విద్యాసాగర్‌తోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు సరికావు

### - కార్పొరేటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి - బీఆర్ఎస్ యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఓ ప్రైవేట్ సివిల్ కాంట్రాక్టర్ కి మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డికిమధ్య జరుగుతున్న వివాదంలో కార్పొరేటర్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, బి ఆర్ ఎస్ శ్రేణులపై గంజాయి బ్యాచ్ అంటూ నిందలు వేయడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, కార్పొరేటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని బి.ఆర్.ఎస్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మెల్యే, అనుచిత వ్యాఖ్యలు చేసిన కార్పొరేటర్ నరసింహారెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఎల్బీనగర్ ఏసిపి, సిఐని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేటర్ చేస్తున్న నిరాధారమైన వ్యాఖ్యలకు ఆధారాలు చూపెట్టాలని, లేకపోతే ముక్కు నెలకు రాసి ఎమ్మెల్యేకు, పార్టీ శ్రేణులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ తో ఉండేది గంజాయి బ్యాచ్ అని ఆరోపించారు. ఆయన అదే వ్యాపారం చేస్తాడని కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై విష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన బామ్మర్ది, గంజాయి తీసుకున్నట్లుగా ఉన్న ఆధారాలను పోలీసులకు అందజేసి, రియల్ తీసుకోవాల్సిందిగా కోరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ యూత్ విభాగం అధ్యక్షుడు రవి ముదిరాజ్, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, తిలక్ రావు, శ్రీనాథ్, రవి, అఖిల్, సాయి, శివ, త్రిలోక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ రంగనాయకుల గుట్ట సుధీర్ కుమార్ కాలనీలో గ్యాస్ సిలిండర్ పేలి గాయాలపాలైన కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని రవి పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.5 వేలను ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఎమ్మార్వోతో ఎంక్వైరీ చేయించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, కళ్యాణ్, గణపతి, ముచ్చంతల మొగులయ్య, తొండ శివ తదితరులు పాల్గొన్నారు.



### గుండెపోటులో మృతి చెందిన బి.జె.పి. గోల్కొండ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాజేందర్‌కుమార్ డిగాన్....




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: జియాగూడ డివిజన్‌కు చెందిన బి.జె.పి.గోల్కొండ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు,సంఘ సేవకుడు,కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నేత,వాల్మీకి సంఘం నేత రాజేందర్‌కుమార్ డిగాన్ శనివారం ఉదయం 8.00 గంటలలోపు వాకింగ్‌వెళ్ళి,ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆయన మృతి చెందారు. ఆయన మృతి చెందిన వార్త విన్న కుటుంబ సభ్యులు,బంధు,మిత్రులు,పార్టీ నేతలు,కార్యకర్తలు,వాల్మీకి సంఘం కులస్తులు,జియాగూడవాసులు తీవ్ర షాక్‌కు గురిఅయ్యారు. మృతి చెందిన రాజేందర్‌కుమార్ డిగాన్ అందరితోను ఎంతో అన్యోయ్యంగా ఉండేవారని,ఆయన ఎవరితోకూడ వైరానికి దిగేవారుకారని,నిరంతరం తెల్లరంగు చొక్కాలతోనే కాలం గడిపిన రాజేందర్‌కుమార్ డిగాన్ ఆకస్మాత్తుగా మృతిచెందడంను ఎవరుకూడా నమ్మలేకపోతున్నారు. ఆయన నిత్యం ఎంతో ఉత్సాహంగా ఉండేవారు,నిత్యం అందరితో ఎంతో హుషారుగా,నవ్వుతూ పలకరించేవారు. కార్వాన్ నియోజకవర్గంలో ఆయన బి.జె.పి. పార్టీకి ఏనలేని సేవలు అందించినప్పటికి,పార్టీ అధిష్టానం ఆయన సేవలను పెద్దగా పట్టించుకోలేదు. అయితే పార్టీ అధిష్టానం మాత్రం కేవలం గోల్కొండ జిల్లా ఎస్సీ మోర్చాకు అధ్యక్షులుగామాత్రం నియమించి,చేతులుదులుపుకుంది. రాజేందర్‌కుమార్ డిగాన్ పార్టీకి చాలా ఏళ్ళుగా నిస్వార్ధంగా,నిజాయితీగా సేవలు అందించి,అటు పార్టీ దృష్టిలో,ఇటు స్థానికుల్లో ఎంతో మంచి పేరును తెచ్చుకున్నారు. రాజేందర్‌కుమార్ డిగాన్ పార్టీనే నమ్ముకుని కొన్ని దశాబ్దాలుగా పార్టీకి విశేషమైన సేవలు అందించినప్పటికి,పార్టీ అధిష్టానం బల్దియా ఎన్నికల్లో ఆయనకు కార్పొరేటర్ టిక్కెట్టునుసైతం ఇవ్వకపోయినప్పటికి, పార్టీపట్ల ఆయన ఏమాత్రం నిరాశ చెందకుండా,తనవంతు బాధ్యతగా పార్టీకి అన్ని సమయాల్లో అండగా నిలిచి తనవంతు ఏనలేని సేవలు అందించారు. శనివారం ఉదయం జియాగూడ బసవ మండపంలోని వాల్మీకినగర్‌లోగల ఆయన నివాసంవద్ద విషాద ఛాయలు అలుముకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్‌కుమార్ డిగాన్ మరణవార్తను తెలుసుకున్న స్థానికులు,వాల్మీకి కులస్తులు,బి.జె.పి .నేతలు,కార్యకర్తలు,బంధు,మిత్రులు తరలివచ్చి, మృతదేహంమీద పుష్పగుచ్ఛంఉంచి,ఘనంగా నివాళులు అర్పించి, ఆయన కుటుంబీకులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు.

### సిఏ సిఎంఎ సక్సెస్ కార్నివల్ నిర్వహణ




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో సీఏ/ సీఎంఏ సక్సెస్ కార్నివల్ 2025 శనివారం నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంలో సిఏ, సిఎంఏ కోర్సుల్లో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1500మంది విద్యార్థులు పాల్గొని అపూర్వమైన ప్రేరణ పొందారు. ప్రధాన అతిథులుగా హాజరైన అవినాష్ గ్రూప్ చైర్మన్ అవినాష్ బ్రహ్మదేవర,పిడబ్ల్యూసి భాగస్వామి సిఏ పోలా శ్రీకాంత్ విద్యార్థులను ఉత్సాహపరిచారు. అలాగే హెడ్స్ కృష్ణ కొరడ,మాడెం అరవింద్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకలో విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థి కఠిన శ్రమ, క్రమశిక్షణ, పట్టుదలతో ఎవరికైనా విజయ శిఖరాలు అందుబాటులో ఉంటాయి అనే స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని తమతో తీసుకెళ్లడమే కాకుండా, అద్భుతమైన నృత్య, సంగీత ప్రదర్శనలతో కార్యక్రమానికి మరింత వైభవాన్ని చేకూర్చారు.



# తెలంగాణలో యూరియా సంక్షోభం

● కేంద్రం రాజకీయ కుట్ర ● టీఆర్ఎస్ స్వార్థపూరిత రాజకీయం ● టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఏ. సంజీవ్ ముదిరాజ్




హైదరాబాద్,మేజర్ న్యూస్:తెలంగాణలో కొనసాగుతున్న యూరియా కొరత అనేది కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడానికి కేంద్ర ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీ కలిసి చేస్తున్న రాజకీయ కుట్ర అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఏ.సంజీవ్ ముదిరాజ్ ఆరోపించారు. ఈ విషయమై ఆయన శనివారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కాదు, ఇది రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి ఉద్దేశపూర్వకంగా సృష్టించబడిన సంక్షోభం అని ఆయన పేర్కొన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే, తెలంగాణ ప్రభుత్వం సుమారు ఏడు లక్షల టన్నుల యూరియాను బఫర్ స్టాక్‌గా సిద్ధం చేసి, రైతుల అవసరాలను తీర్చడానికి ముందుగానే చర్యలు తీసుకుందన్నారు. కేంద్రం నుంచి వచ్చే యూరియాను మార్క్‌ఫెడ్ గోదాముల్లో నిల్వ చేసి, అక్కడి నుంచి పాక్స్,రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ డీలర్లకు పారదర్శకంగా 60:40 నిష్పత్తిలో పంపిణీ చేసే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ తెలిపారు.ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరిస్తోందని స్పష్టం చేస్తుందని ఆయన అన్నారు.అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన కోటాను విడుదల చేయకుండా కావాలనే యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు.కేంద్ర ఈ చర్యల వెనుక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలహీనపరచాలనే ఉద్దేశ్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.ఎక్కువ కేటాయింపులు ఉన్నప్పటికీ,తక్కువ పరిమాణంలో సరఫరా చేసి, సరఫరా గొలుసును అడ్డుకోవడం ద్వారా రైతులలో భయాందోళనలు సృష్టిస్తున్నారని ముదిరాజ్ అన్నారు.ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలో పలుమార్లు ప్రాతినిధ్యం వహించారన్నారు.ఏఐసీసీ సీనియర్ నాయకురాలు ప్రియాంకా గాంధీ సైతం తెలంగాణ రైతుల తరపున గళం విప్పారని ఆయన పేర్కొన్నారు.ఇది రాష్ట్ర, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతోందని నిరూపిస్తుందని ఆయన అన్నారు.ఈ సంక్షోభం మధ్యలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ రాజకీయ స్వార్థం రైతులకు మరింత అవమానాన్ని తెచ్చిందని ముదిరాజ్ మండిపడ్డారు.సెప్టెంబర్ 9 లోపు రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తేనే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తామని బహిరంగంగా ప్రకటించడం ద్వారా,బీఆర్ఎస్ పార్టీ రైతుల భవిష్యత్తును ఢిల్లీ రాజకీయాల్లో బేరసారాల సాధనంగా మార్చిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే, బీఆర్ఎస్ మాత్రం రైతుల కష్టాలను తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటోందని ముదిరాజ్ అన్నారు.ప్రతి ఎకరానికి రెండు సంచుల యూరియానే సరిపోతుందని, అంతకు మించి వాడటం వల్ల రైతులపై ఆర్థిక భారం పెరగడమే కాకుండా నేల ఆరోగ్యానికి కూడా హానికరం అని సంజీవ్ ముదిరాజ్ తెలిపారు.సరఫరా క్రమం కొనసాగించడమే కాకుండా,గ్రామస్థాయి కమిటీలు,పాక్స్,రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సరైన వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు.ప్రతి రైతుకు సమానంగా యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సంక్షోభం రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం కాదని, ఇది కేంద్రం అసహకార ధోరణికి, బీఆర్ఎస్ స్వార్థపూరిత రాజకీయాలకు నిదర్శనమని స్పష్టం చేశారు.బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి యూరియా కొరత సృష్టిస్తోందని,బీఆర్ఎస్ రాజకీయ లాభం కోసం రైతుల కష్టాలను వాడుకుంటోందని ఆయన పేర్కొన్నారు. అయితే తెలంగాణ రైతులు ఈ నిజాన్ని తెలుసుకున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుందనీ భరోసా ఇచ్చారు. కేంద్రం కుట్రలైనా,బీఆర్ఎస్ ద్వంద్వ రాజకీయాలైనా విజయం సాధించలేవని,తెలంగాణ రైతులకు న్యాయం జరగడం ఖాయమని ఆయన అన్నారు.

## దేవి కలెక్టివ్' తొలి అధికారిక సమావేశం ప్రారంభం

- మహిళా సాధికారతకు వేదిక



అమీర్ పేట,మేజర్ న్యూస్ :మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'దేవి కలెక్టివ్' తమ తొలి అధికారిక సమావేశం నగరంలో ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి వివిధ రంగాలకు చెందిన మహిళా వ్యాపారవేత్తలు, గొప్ప ఆశయాలున్నవారు,తమ కలను సాకారం చేసుకోవాలనుకునేవారంతా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 'ప్రధాన్ దేవి' %-% అనంతిక సనీల్‌కుమార్ (8 వసంతాలు చిత్రంలో నటి),గౌరవ అతిథిగా 'బేబక్క'గా సుపరిచితురాలైన మధు నెక్కంటి (బిగ్ బాస్ ఫేమ్) హాజరయ్యారు.వారి రాకతో కార్యక్రమానికి మరింత శోభ, ప్రోత్సాహం లభించాయి.అనంతిక సనీల్‌కుమార్ 'దేవి మ్యాగజైన్'ను ఆవిష్కరించారు.ఇందులో, 'దేవి' సభ్యులు,స్థానిక మహిళా పారిశ్రామికవేత్తలు ప్రదర్శించిన సృజనాత్మకత,నూతన ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సమావేశం పరస్పర సహకారం,నెట్‌వర్కింగ్‌ను పెంపొందించింది.దీంతో పాటు,మెంటల్ హెల్త్,స్వీయ అన్వేషణను ప్రోత్సహించడానికి 'డబుల్‌యూ థెరపీస్'కు చెందిన సౌమ్య భాస్ నిర్వహించిన హిప్నోథెరపీ,గత జన్మల రిగ్రెషన్ సెషన్స్ ప్రత్యేకంగా నిలిచాయి.ఛైర్‌పర్సన్, ఫౌండర్‌గా డాక్టర్ నీలిమ వేముల వ్యవహరిస్తున్నారు.వైస్ ఛైర్‌పర్సన్,కో ఫౌండర్‌గా డాక్టర్ కళ్యాణి గుడుగుంట్ల ఉన్నారు.అలాగే, కో ఫౌండర్, బ్రాండ్ కస్టోడియన్‌గా పల్లవి నాగళ్ల,ముఖ్య సలహాదారుగా రాజు మాదిపాడిగే ఉన్నారు.

## తెలంగాణకు యూరియా అందించడంలో కేంద్రం విఫలం: డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణ రైతులకు యూరియా బస్తాలు అందించడంలో కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ ఆరోపించారు. వానాకాలంలో పత్తి,వరి పంటలకు యూరియా అవసరం ఎంతో ఉంటుందని తెలిపారు. మొత్తంగా తెలంగాణలో 2025 ఖరీఫ్ సీజన్‌లో 1.32 కోట్ల ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగవుతున్నాయని పేర్కొన్నారు.ఇందులో ప్రధానంగా 62.47 లక్షల ఎకరాల్లో వరి,48.93 లక్షల ఎకరాల్లో పత్తి,6.69 లక్షల ఎకరాల్లో కంది,5.21 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న,మిగిలిన విస్తీర్ణంలో ఇతర ఆహార, వాణిజ్య పంటలున్నాయని వివరించారు.అయితే అన్నిటికీ కలిపి ఈ సీజన్ లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవ్వగా ఇప్పటి వరకు 5.32 లక్షల యూరియా మాత్రమే కేంద్రం నుంచి వచ్చిందని తెలిపారు.దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందించలేకపోయిందన్నారు.దీంతో యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులు, యూరియా బస్తాల కోటా తగ్గించి రైతులను ఇబ్బందికి గురి చేస్తుందని పేర్కొన్నారు.ఎరువుల కొరతతో రైతులను ఇబ్బందులపాలు చేస్తుందని మండిపడ్డారు.రైతన్నలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గాడి తప్పిందన్నారు.సమయానికి పంట పొలాలకు ఎరువులు యూరియా వెయ్యకపోతే రైతులకు తీవ్రనష్టాలు వస్తాయని వెల్లడించారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి ఎరువులు,యూరియా,విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి నెల నుంచి ప్రతి నెలా కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాతో ఈ విషయంపై చర్చించారని,రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు కూడా ఈ సమస్యను లేవనెత్తుతూనే ఉన్నారని..అయినా తెలంగాణకు యూరియా కేటాయింపుల్లో కేంద్రం జాప్యం చేస్తోందని మండిపడ్డారు. రైతులు ఇంత ఇబ్బందులు పడుతున్న రాష్ట్రంలోని బీజేపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. మరోవైపు 10 ఏళ్లు అధికారంలో ఉండి రైతులను అంధకారంలోకి నెట్టిన బిఆర్ఎస్ నాయకులకు యూరియా అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ కోర్సుల ప్రవేశాలకు గడువు పొడగింపు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో దూర విద్య ద్వారా వివిధ యూజీ కోర్సులలో అడ్మిషన్ల కోసం ఈ నెల 30వ తేదీ వరకు గడువు పెంచినట్లు సమన్వయకర్త డాక్టర్ ఈ.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాధిక అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అడ్మిషన్ల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం జోనల్ కమిషనర్‌తో కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పర్యటన



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని గడ్డిఅన్నారం డివిజన్ మధురపురి కాలనీలో,జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ చే కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 45 రోజుల క్రితం నూతన రోడ్డు నిర్మాణ పనుల కోసం రోడ్డు త్రవ్వారు. నేటికి పనులు అసంపూర్ణంగా ఉండడం తో వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తవ్విన రోడ్డు స్థలంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక, డ్రైనేజీ పొంగిపొర్లుతుంది, రెండు రోజుల క్రితం ప్రజలు నడవడానికి బండలు వేయించడం జరిగిదన్నారు. వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, నిధులు మంజూరు చేయడం జరిగిం దని రెండు,మూడు రోజుల్లో పనులు పూర్తి చేస్తామని, అలాగే రోడ్డు క్రింద ఎలక్ట్రిక్ కరెంట్ వైర్లు ఉన్న నేపథ్యంలో స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడి స్థానిక జీహెచ్ఎంసీ అధికారులకు తగు తోడ్పాటు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ,వెంకటేష్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.మన్సూరాబాద్ డివిజన్ లో ఎమ్మెల్యే పర్యటన, మన్సూరాబాద్ డివిజన్ లోని ఆగమయ్య కాలనీ,కాస్మో పాలిటన్ కాలనీ,మన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్,వికర్ సెక్షన్ కాలనీలలో జోనల్ కమీషనర్ హేమంత్ పాటిల్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోనల్ కమిషనర్ దృష్టికి పలు సమస్యలను వివరించారు.దానిలో భాగంగా ఆగమయ్య కాలనీలో నిర్మిస్తున్న ఓపెన్ వాటర్ డ్రైన్ లైన్ త్వరగా పూర్తి చేయాలనీ ,కాస్మో పాలిటన్ కాలనీ లోని పార్కు అభివృద్ధికీ కంచాలను రూపొందించాలని, వీకర్ సెక్షన్ కాలనీలో డ్రైనేజీ లైన్ పనులు త్వరగా ప్రారంభించాలని,మన్సూరాబాద్ విలేజ్ (కాముని కాంత )వీకర్ సెక్షన్ కాలనీ,కుమ్మరి బస్తిలలో ఆగిపోయిన కమ్యూనిటీ హాల్లకు నిధులు కేటాయించిలని,డివిజన్ లో పెండింగ్ ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వెంటనే అధికారుల దగ్గర వివరాలు తీసుకొని ఇప్పటికే నిధులు మంజూరు కావడం జరిగిందని వెంటనే పనులు ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నాయకులు జగదీష్ యాదవ్ ,నర్సింహా గౌడ్ పలు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. శనివారం హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్, నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెండింగ్ స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా చేపట్టిన వారిని హయత్ నగర్ పోలీసులు స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హరీష్, సూర్య, పాష, ప్రణయ్, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పోరాటానికి బీజేపీ సిద్ధం



## బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు యాధిష్

మహేశ్వరం,మేజర్న్యూస్(అగస్టు 23): ప్రజా సమస్యల పై బీజేపీ పార్టీ పోరాడుతుందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు టి యాధిష్ అన్నారు. శనివారం మండల కేంద్రం బీజేపీ పార్టీ కార్యాలయంలో స్థానిక సమస్యలపై సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా యాధిష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న గ్రామాలు అభివృద్ధి చెందాకుండా నిర్వర్యమైనవని అన్నారు.గ్రామంలో రోడ్ల అస్తవ్యస్తగా డ్రైనేజీలు రోడ్లుపై, విధిలైట్ల వ్యవస్థ అధ్వానంగా తయారైనదని తెలిపారు.వృద్ధులకు ,వితంతువులకు ఫించన్లు పెంచుతామని ఒట్లు వేయుంచుకొని మోండి చేయి చూపిస్తు కాలం గడుపుతున్నారని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అబద్దపు హామీలతో ఆరు గ్యారంటిలు,420 హామిలు ఇచ్చి ఎ పథకాం పూర్తిగా అమలు కాలేదన్నారు. చాల మంది రైతులకు రెండు లక్షల రుణామాఫీకాలేదని, నిరుధ్యోగ భృతి అందలేదని, రైతు భరోసా కింద 115 వేల రూపాయాలు అమలు కాలేదని,మహాలక్ష్మీ పథకంలో మహిళాలకు 2500 రూపాయాలు, కళ్యాణ లక్ష్మీ కింత తులం బంగారం ఎక్కడని ప్రశ్నించారు.సమస్యలపై సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో చెపట్టాద్దామని అన్నారు.ఈ కార్యక్రమాని విజయవంతం చేయాల ని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బస్వ పాపయ్యగౌడ్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, జిల్లా కార్యదర్శి అయిళ్ల యాదయ్యగౌడ్, చెవేళ్ల పార్లమెంట్ బీజేవైఎం కన్వీనర్ కుండె కెంకటేష్,శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు శ్రావణ్ ,బీజేవౌఎం నాయకులు దేవేందర్ నాయక్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# మన నాయకున్ని స్మరించుకుందాం రండి

## – బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలకు సంజీవ పిలుపు



ఎర్రగడ్డ.మేజర్న్యూస్. మన నాయకులు బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఎమ్మెల్యే స్వర్గియ మాగంటి గోపీనాథ్ను గుర్తు చేసుకుంటు నేడు నిర్వహించనున్న సంతాప సభలో అధిక సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సంజీవ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజా నాయకులు మాగంటి గోపీనాథ్. వారు ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజల మధ్యే ఉండేది. గోపీనాథ్ ఆలోచనలు కొనసాగింపులో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు ఎర్రగడ్డలో గల మెజిస్టిక్ గార్డెన్లో ఆదివారం సాయంత్రం 5 గంటలకు సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

# పండుగ కారణంగా....!?



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఇటీవల అరుంధతి నగర్ బస్తి లో ప్రారంభమైన నూతన సివరేజి పైప్ లైన్ పనులను వినాయక చవితి పండుగ సందర్భంగా బస్తి వాసులు మరియు గణేష్ మండపం నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు నిమర్జనం అనంతరం బస్తీలో పనులు కొనసాగించాలని వాటర్ వర్క్స్ ఇంజినీరింగ్ అధికారులకు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ సూచించారు.ప్రస్తుతం త్రవ్వకాలు జరిపిన బస్తి రోడ్లను పండుగ నిమిత్తం తాత్కాలికంగా మరమత్తులు జరిపి బస్తి ప్రజలకు సహారించాలని కార్పొరేటర్ కోరారు. సానుకూలంగా స్పందించిన అధికారులు కార్పొరేటర్ గారి సూచనల మేరకు పనులు సాగుతాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ గారు,వాటర్ వర్క్స్ డిజిఎం కార్తీక్ రెడ్డి,ఇంజినీరింగ్ శాఖ ఎ ఇ అబ్దుల్ సలామ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్,సిబ్బంది శంకర్,జగన్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్,నేతలు ఆనంద్ రావు, సాయి కుమార్,మరియు బస్తి అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్,సతీష్,పవన్, విశాల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్రెడ్డి

## 77 మంది లబ్దిదారులకు నూతన రేషన్కార్డులు అందజేత





కందుకూరు, మేజర్న్యూస్ (ఆగస్టు 23): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజల వద్దకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్రెడ్డి అన్నారు.సీఎం రేవంత్రెడ్డి ఆదేశాలతో కెఎల్ఆర్ పిలుపు మేరకు శనివారం కందుకూరు మండలం నేదునూరులో నూతన రేషన్ కార్డులను 77 మంది లబ్దిదారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనీట్ల ఉచిత విద్యుత్, 5 వందలకే వంట గ్యాస్, రైతు ఋణమాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు, సన్నబియ్యం వంటి పథకాలను అద్భుతంగా అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహాకారంతో నేదునూరు గ్రామాభివృద్ధికి 30 కోట్ల రూపాయల అభివృద్ధి, సంక్షేమ పథకాలు వచ్చాయని వివరించారు. త్వరలో గ్రామ పంచాయతీ భవనం, అండర్ డ్రైనేజీలు చేపట్టం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజల తరపున కెఎల్ఆర్కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్బేగ్, ఇందిరమ్మ కమిటీ గ్రామ అధ్యక్షులు ఏ.బాలయ్య, ఎన్.నాగరాజు, డైరెక్టర్ పుష్పదర్శన్, సింగింల్ విండో డైరెక్టర్ పాండురంగారెడ్డి, గ్రామ అధ్యక్షులు సురేష్, నాయకులు ఎస్.మాధవరెడ్డి, గడిగె రాములుగౌడ్,ఇంద్రకంటి రాకేష్ గౌడ్, మర్ల రాములు, కె.మహేష్, ఎం.మహేందర్,డి.రాములు,శివశంకర్, ప్రవీణ్రెడ్డి, భి.భాస్కర్, ఎ.పాండు, ఎన్.శ్రీరాములు, ఎండి సలీం, ఎండి.సల్మాన్, ఎండి సర్దార్, రేషన్ కార్డుల లబ్దిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.





గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని శనివారం మల్కాజిగిరి పోలీసులు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులతో శుభం హెటల్ లో నిర్వహించిన సమావే శంలో మల్కాజిగిరి ఏసీపీ చక్రధర్ హజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సీఐ, పోలీసులు, గణేష్ మండపాల నిర్వాహకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

**– మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలి

## –వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మెన్ దేవర వెంకట్రెడ్డి





చేవెళ్ల, మేజర్న్యూస్ (ఆగస్టు 23) : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలని వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మెన్ దేవర వెంకట్రెడ్డి అన్నారు. చేవెళ్ల వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం కేజీఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల చైర్మెన్ దేవర వెంకట్రెడ్డి మాట్లాడుతూ.. .విద్యార్థులు శ్రద్ధగా అంకితభావంతో చదువుకుంటే భవిష్యత్లో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చా న్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని, పోటీ ప్రపంచంలో విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు చెందుతన్నప్పటికి భవిష్యత్ ప్రణాళికలను సిద్ధం చేసుకొని కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు.



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, సీనియర్ నేత ఎంజీకె నయూమ్ ఖాన్ పుట్టినరోజు పురస్కరించుకుని మైనారిటీ నాయకులు మహ్మద్ హబీబుద్దీన్, గఫూర్ తదితరులుఆయనను కలిసి పూలబొకే శాలువాతో సన్మానించి, కేక్ తినిపించి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.

**–మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

మౌలాలిలోని బాహార్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ కార్యక్ర మంలో మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్, ప్రసాద్ యాదవ్, షకీల్, ఫైజల్ , షేక్ జాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

**– మల్కాజిగిరి, మేజర్ న్యూస్**



